REGISTERED No. 1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No 212. Telephone No. 2544.

సంపుటము ౨౩ Vol 23 | చెన్నపట్టణము 1936-వ సం॥ మేనెల 22-వ తేది శుక్రవారము (ధాతనామ సంవత్సరము జ్యేష్ఠ శుద్ధ ద్వితీయ) MADRAS FRIDAY 22nd MAY 1936 | సంచిక ౪౬ No. 46

వారపత్రిక

సంవత్సరచందా 4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కిన చందాలు పంపబడును

సంవత్సరాది సంచికలు

దినపత్రిక చందాదారులకు 1 0 0

వారపత్రిక „ 1 0 0

చందాదారులు కానివారికి 2 0 0

సంచిక 1 నంపుటకు టపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

త్రైమాసిక సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా 6 0 0

అర్ధసంవత్సర చందా 3 0 0

విడిప్రతిక 0 8 0

ఆంధ్రదినపత్రిక

పాదుషా-రివారికి

సంవత్సరమునకు 24 0 0

ఆరుమాసములకు 12 0 0

మూడుమాసములకు 6 4 0

మాసమునకు 2 2 0

పెద్దపట్నంవారికి

సంవత్సరమునకు 20 0 0

ఆరుమాసములకు 10 0 0

మూడుమాసములకు 5 4 0

మాసమునకు 1 12 0

ఏజెన్సీద్వారా తీసికొనువారికి వెల 1-కి రు 2-0-0

తేలుమందు

వెల సీసా 1 కి రు 0-8-0

తేలుకాటువలన అపాయము లేకుండా విశేషబాధ గలదు తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించదు. బాధ భరింపలేనంత పెద్దవరముద్గరనుండిలాగుట ప్రారంభించును కుట్టినచోటును బండపాదువంటుల చేసిన బాధ తగ్గును ఈద్రావకము పదేపదేలు పరిశీలించిరి ఇది మిగుల ఘాటుగలిగి వీటివలె మండును చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మండు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందుపోసిన, బాధ మాయమగును మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును ప్రతియింట నుండదగినది

అమృతాంజనముడిపో,

మదరాసు బొంబాయి

అమృతాంజనము

జలుబు, రొమ్ముపడిశము, శైత్యము, దగ్గు, మొదలగు అన్ని నొప్పులను తప్పక కుదుర్చును

మోహినీ తైలము

వెల తం॥ నూనె గల సీసా 1-కి 0-12-0

స్త్రీ పురుషులు బాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము చేయువిద్యార్థులు ప్లీడర్లు ఉద్యోగస్థులు పెండ్లియగువారికి కుళ్ళ నేత్ర విభ్రాంతి నీ [illegible] లావణ్యములకు ప్రాణము [illegible] ముగ పెంచి కాపాడును. [illegible] గల రమణీయమగు సువాసన చెమ్మటలిగాను తలకు రాసి మర్దనొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తలలో దుమ్ము పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగుసువాసన ద్రవ్యములను చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము ప్రజలు, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో,

బొంబాయి—మదరాసు

గ్రంథములు

4శి పాద కృష్ణమూర్తి శాస్త్రి



బెజవాడ

వీరి బొమ్మలును, గ్రంథములును ఆంధ్రదేశమునందు అతి ప్రసిద్ధములు కావలసినవారు వైవారికి వెంటనే వ్రాయవలయును

(4-2)

కవికల్పలత

కలము పట్టిన ప్రతివానికి కవిత్వము నేర్పుగ్రంథము దొక్కటే దేవేశ్వర మహాకవి సంస్కృతమునకు తెనుగువ్యాఖ్యలో చక్కని సమస్యలు, వర్ణనలు, అవధానరహస్యములు సులభశైలిని వ్రాయబడినవి 340 పుటలు వెల రు 2-4-0

విద్వాన్ కల్లూరి సుబ్రహ్మణ్యదీక్షితులు,

(67-2) గవర్నరుపేట, బెజవాడ

తలకు రంగువేసుకుడు

ఈ నూనెను రాచినయెడల తలవెంట్రుకలు తెల్లబడవు తెల్లవెంట్రుకలు కుదుళ్లనుండి తెల్లబడి 60 యేండ్లవరకు అవిధముగానే యుండును లాజరుగనిచో మీ సొమ్ము యిచ్చివేయగా వ పంచేయుదుము కొద్దిగా తెల్లబడిన వెంట్రుకలకు సీసా రు 3/- లు ఇంకను తెల్లబడినచో సీసా రు 5/- లు తలయావత్తుగాని పగవుగా తెల్లబడినచో సీసాఖరీదు రు 9/- లు ఈ తగవులు ఇంగ్లీషులో వ్రాయుడు (26-2)

Bal Kala Stores

P O Kansi Simri (Darbhanga)

వెండిసామాను

శ్రీలక్ష్మీ జూయలరికంపెనీ

బెజవాడ

క్నేని లక్ష్మీనారాయణచౌదరి ప్రొప్రయిటరు

ఆంధ్రసోదరులారా ముఖ్యుల ఆయుర్వేదపద్ధతులమనలంబము

సిప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

పూర్తిగా జంతు సంబంధమైన క్రొవ్వులు లేనిది

మంచి సువాసన గలది

BENGAL CHEMICAL : : CALCUTTA

మద్రాసు ఏజంట్లు — ఎన్. దేశాయిగౌండరు అండ్ కో,

41, బందరువీధి

ZANDU BALAMRIT

A Specific Remedy for Lean and unhealthy Children

Madras Presidency Agents — DAMODER & Co, 78 CHINA BAZAAR ROAD G T MADRAS

అన్ని చోట్లను దొరకును ధర 10 అణాలు బలహీనముచే నుష్కించిన బిడ్డలకు దివ్యమైన ఔషధము



శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు.

(మద్రాసు గవర్నమెంటు చే ఆప్రూవుడు)

శాస్త్రోక్తమైన సమస్త ఆయుర్వేదౌషధములు దొరకును. కేటలాగు ఉచితము. ఏజంట్లు కావలెను.

రెండురోజులు మాత్రమే.

విజయనగరం పార్కునందు జరుగుచున్న

అమృతాంజనం డిపోవారి

చలన ప్రతిమా ప్రదర్శనమునకు

మ్మెల్లరును విచ్చేయ ప్రార్థన

జి. కన్నయ్య కంపెని,

ఇనుపపెట్టెల వ్యాపారం,

నం 187, బ్రాడ్వే, మణ్ణడికి సమీపం మద్రాసు

మా పెట్టెలన్నియు మేలైన ఇనుప రేకునచేయబడి నిప్పుకు భయము లేక యుండుటకు ఫయర్ ప్రూఫ్ పెట్టెలున్ను, వివాహకాలములకు ఉపయోగమగు ఇనుపబీరో, లోనిఅర తేకుమాను పుస్తకలు ఇమిడ్చి కావలసినవారి ఇష్టప్రకారం తయారుచేసి సరప్రమైన ధరకు ఇవ్వబడును మేము గవర్నెంటు బ్యాంకీలకున్ను, కోఆపరేటివ్ డిపార్టుమెంటు ఆఫీసులకున్ను, రైల్వే డిపార్టుమెంటు ఆఫీసులకున్ను, నాటుకోట నగరపు ధనవంతులకున్ను, ఇతర ధనవంతులకున్ను ఇంక అనేక ఆఫీసులకున్ను సప్లయిచేయుచున్నారము (281- 86)

కాంగ్రెస్ చరిత్ర

ప్రతు లైపోవుచున్నవి త్వరపడవలెను తరువాత ఆశాభంగపడకుడు

పట్టాభిసీతారామయ్యగారి యింగ్లీషు గ్రంథమునకు తెలుగు అనువాదము

ప్రతి 1 కి ధర రు 2-8-0.

కొద్ది ప్రతులు మాత్రమే తయారయినవి గాన ఆశాభంగముగ కలుగకుండుటకై తక్షణమే ఆర్డరులను పంపుకొనుడు

వర్తకులకు, ఎక్కువ ప్రతులనుతీసుకొనువారికి ప్రత్యేక సదుపాయము లదు

ఈ ప్రతులు ఆంధ్రపత్రిక ఏజెంట్లు అందరివద్దను దొరకును

మేనేజరు — ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు

ఔషధములు

గనోక్వెల్

అన్ని సెగలను ఒక్కరోజులో పోగొట్టును గుణములేదనువారికి బహుమాన మిచ్చెదము ఇతర ఔషధములకు లోబడని కేసులలోఁదహితము నిది గురుర్చును కేట్లాగు ఉచితం

ఈశ్వర ఫార్మసీ పాలకొల్లు

(17 2) బ్రాంచీ విశాఖపట్టణం

క్షయారిష్టలేహ్యము

అన్నివిధములగు దగ్గులు, కఫము, అలసట-ఆయాసము, పొందలగు వాటికి శ్రేష్ఠమయినది డబ్బి 1 కి రు 1—0—0 పోస్టేజి వేలు

పి సి ఏ అండు కో, ఆయుర్వేదసమాజం

4 5-2) వెరి దే పి—నెల్లూరుజిల్లా

శఘులకు

36 పంచిరముల తీవ్రపరిశోధనలవల్ల మూలికా ప్రభావము లోకమునకు వెల్లడిచేయు సుధాచంద్రిక పత్యమక్కరలేక 24 గంటలలో సర్వశక్తి నిర్మూలన మొనర్చును సీసా రు 2 లు తీరపమాత్రం ఫార్మసీ రాజమండ్రి, బ్రాంచిలు(మెయిన్ రోడ్డు) గుంటూరు, కాకినాడ

(30-2)

నమ్మకమైన ప్రాత బస్సులు

మారిసు 1932 మోడలు 19 2 హార్సు ఎవరు ఛాస్సీస్ 23 సీటరు బస్సు బాడీ అన్నిసామానులు మంచిస్థితిలో నున్నవి ఇంజను క్రొత్తగా ఓవరుహాలు చేయబడినది కొత్త ఎట్టనులు వేసి, రిబోరింగు చేయబడినవి మంచి టైరులు కొత్త బ్యాటరీ వెల రు 850/-

జి ఎమ్ సి 1933 మోడలు 24 38 H P 1½ టన్నుల ఛాస్సీసు 20 సీటర్ బస్సు బాడీ అన్నిసామానులు మంచిస్థితిలో నున్నవి మంచిటైరులు, కొత్త బ్యాటరీ ఇంజను, గియరుబాక్సు క్రొత్తగా ఓవరుహాలు జెయబడినది కొత్త ఎట్టనులు వేసి రీబోరింగు చేయబడినది నమ్మకమైన బస్సు రూ 1000/-

A D [illegible] ON & CO LTD Madras

ఆంధ్రదేశవార్తలు

విలేఖకులకు విజ్ఞప్తి

ఆంధ్రపత్రికయం దేవైన వార్తావిశేషములు ప్రచురింపవలె నని వ్రాయు స్వకీయవిలేఖకులుగాని, ప్రత్యేక విలేఖకులుగాని, యితరులుగాని ఆ యుత్తరములపైవిలాసము 'సంపాదకుడు, ఆంధ్రపత్రిక' యని వ్రాయవలెను. కార్యాలయమునం దెవరిపేరునగాని పంపవలదు. ప్రకటనాదివిశేషములను వ్రాయునపుడు 'మానేజరు, ఆంధ్రపత్రిక' అని వ్రాయవలెను. విలేఖకు లీ యంశములను గమనింప విజ్ఞప్తి.

విలేఖకులు వార్తలను పంపునపుడు అవి జరిగినవాడుగాని, మరునాడుగాని పంపవలసియుండు ననియు తెలిసికొనగోరెదము. అటులు పంపకున్న యెడలను ఆలస్యమైనయెడలను ప్రచురణార్హములు గాజాలవు. (సంపాదకుడు)

బెజవాడ

(మా స్వకీయవిలేఖరి)

బహిరంగసభ

బెజవాడ, మే 19:—

నిన్న సాయంత్రం 7 గంటలకు గాంధి పార్కునందు శ్రీయుత జయంతిపురం రాజాగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. అందు శ్రీయుతులు మద్దూరి అన్నపూర్ణయ్యగారు, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు వేదాంతం శంభుశాస్త్రులుగారు సత్యనారాయణరాజుగార్లుపన్యసించిరి. అందు ముందు రాబోవు మద్రాసు శాసనసభా ఎన్నికలకుగాను పోటీచేయగా అందరు చేరవలసిన దనియు చదువుకున్నవా రందరు మునిసిపల్ ఆఫీసుకు వెళ్లి వారి పేరులు రిజిష్టరు చేయించుకొనవలసిన దనియు ప్రబోధము కావించిరి.

శ్రీ పేరుదేవి సంస్కృత విద్యానిలయ వార్షికోత్సవాహ్వానము

స్వస్తిశ్రీ ధాత్రీనామ సం॥ర జేష్ఠ శుద్ధ దశమీ శనివారం అనగా ది 30-5-1936 వ తేదీని గూటూలవాస్తవ్యులును ఉ. వే. ప్రవర్తకులును అగు శ్రీమాన్ ముదుంబై వెంకటరంగ అణగరాచార్యులవారి అధ్యక్షతక్రింద శ్రీ రఘుదేవపురం గ్రామవేలో రిటైర్డు మేజస్ట్రీటుగారగు శ్రీ మాన్ ముదుంబై సీతారామాచార్యులవారును వారి సోదరులును రిటైర్డు డిప్యూటీ కలెక్టరుగారును అగు శ్రీ. శే. లగు శ్రీమాన్ ముదుంబై రామానుజాచార్యులుగారును 1931 మే నెలలో వారి మాతృపుత్రికా కల్యాణనామములు చిరస్మరణీయములుగా జేయదలంచిస్థాపించిన శ్రీ పేరుందేవి సంస్కృత విద్యానిలయ వార్షికోత్సవమును జరుప నిశ్చయించినారము గాన తాము తప్పక విచ్చేసి సభను జయప్రదముగా జరిగించ ప్రార్థించుచున్నాము.

ప్రయాణము

మరా:—తమరాకను కార్యదర్శికి ది 25-5 36 వ తేదీలోగా తెలియజేసినయెడల రాజమండ్రి నుంచి రఘుదేవపురమునకు ప్రయాణసౌకర్యములు సమకూర్చబడును.

కార్యక్రమము

ది 30-5-1936 శనివారము సాయంకాలము 4 గంటలకు అగ్రగణ్యులను ఉత్సవముతో దోడ్కొచ్చుట.

30 తేది రాత్రి 9-30 గంటలకు తెలుగుప్రహసన ప్రదర్శనము.

ది 31-6-1936 ఆదివారం ఉదయం 7 గంటలకు 1. దైవప్రార్థన, 2. అధ్యక్షునిఎన్నిక 3. కార్యదర్శి నివేదిక 4. అధ్యక్షోపన్యాసము.

మధ్యాహ్నము:—12 గంటలనుండి 3 గంటలవరకు విద్యార్థులపరీక్ష.

సాయంకాలము 4-30 గంటలకు శ్రీమాన్ చిలకమర్తి లక్ష్మీనృసింహాచార్యుల బి. ఏ. గారి సంస్కృతి విద్యనుగురించి ఉపన్యాసము.

రాత్రి:—9-30 గంటలకు విద్యార్థులచే సంస్కృతమున అభిజ్ఞాన శాకుంతల నాటక ప్రదర్శనము.

నాటకాంతమున సమర్థులగు కొందరు విద్యార్థినటకులకును పరీక్షయందుతీర్ణులగు విద్యార్థులకును అధ్యక్ష మహాశయులచే బహుమతులొసంగబడును.

తే. కం. గోపాలాచార్యులు,
కార్యదర్శి.
రఘుదేవపురం (వయా) కొవ్వు. ఇ.
తణుకు గోదావరిజిల్లా.

మచిలీపట్నం

(స్వకీయవిలేఖరి)

పట్టణకాంగ్రెసుకమిటీ మీటింగు

డా॥ అన్సారీ, రామచంద్రరావు పంతులుగారి మరణమునకు సానుభూతి తెలుపుట

మచిలీపట్టణం మే 20:—

బందరు పట్టణ కాంగ్రెసు కమిటీ యొక్క కార్యనిర్వాహక సభ్యులు శ్రీయుత పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి రధ్యక్షతక్రింద సమావేశమై డా॥ అన్సారీగారి మరణమునకు చింతిల్లుచూ సానుభూతి తెలుపుచూ తీర్మానము గావించిరి. ఆ సందర్భమున మోచర్ల రామచంద్రరావుగారి మరణమునకు విచారించుచూ ఇంకొక తీర్మానము గావించిరి.

మ్యునిసిపల్ ఎంప్లాయిసు అస్సోసియేషను

మునిసిపల్ ఎంప్లాయిసు అస్సోసియేషను మెంబర్లు శ్రీయుత కె. పి. అయ్యరు ఎలెక్ట్రికల్ ఇంజనీరుగారి యధ్యక్షత క్రింద సమావేశమై బందరు మ్యునిసిపల్ కౌన్సిలరు పి. వి. దాసుగారు మరణించినందుకు చింతిల్లుచూ ఐక తీర్మానము చేసిరి.

తణుకు

స్థానిక హరిజనసంఘవార్షికోత్సవము

20-5-36 ఉదయము 8 గం॥లకు శ్రీయుత దండు నారాయణరాజుగారు జిల్లాబోర్డు ప్రెసిడెంటు తణుకు విచ్చేసిరి. రాగానే హరిజనులకు ఉపయుక్తులగు కొన్నిస్థలములను సరకులను ఉచితముగా నొసంగుటకు విలైనవానిని పరీక్షించిరి. పిదప హరిజన భోజనవసతిగృహము సందర్శించి 6. 9½గం. లకు స్థానికసంఘ తృతీయ వార్షికోత్సవమునకు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులవారు ప్రారంభోపన్యాసమున హరిజనసేవ విషయమై యెవరికిని యేవిధమయిన భేదాభిప్రాయములను లేవనియును అందరును హరిజనులకు చేతనైన సహాయము చేయవలెననియును, మందర కార్యదర్శిగారి నివేదిక చదువవలసినదిగా కోరుచు పిదప యీసభనే కార్యనిర్వాహణసభగాచేసి హరిజనులకుబోర్డువారును యితరులును యేవిధమైన సహాయ్యము యెట్లు చేయవలెనని యోచించుటకు మంచిదని శెలవిచ్చును నం॥ బుచ్చిరామానుజాచార్యులుగారిని నివేదిక చదివి చేయగల పనివిషయమై కోరిరి. పిమ్మట ఆచార్యులుగారు నివేదిక సమర్పించి తణుకునందు ఒక స్థలములో కొన్ని యింట్లను నెలకొల్పి వానిలో హరిజనుల కొరకు ఆసుపత్రి, ప్రచారకవిద్యాలయము, వృత్తి విద్యలు నేర్పుటకు ఆలయము, గ్రంథాలయమునకుశాల విద్యార్థులు లుండుటకు కొన్నిశాలలు నిర్మించుటకు బోర్డువారిస్థలమును - శాలలు నిర్మించుటకు పరికరములును సహాయ్యము చేయవలసి నదిగా కోరిరి.

పిమ్మట అధ్యక్షులవారు వారికి చేతనైన సహాయ్యము చేయుటకున్ను పై విషయములు తప్పక సహాయము చేయుటకున్ను బోర్డువారు సంసిద్ధులని సెలవిచ్చిరి. ఆసందర్భమున బోర్డు మెంబరు శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు జమీందారుగారు గూడ హాజరైరి. అంతటితో సభ ముగిసెను. (ఒక విలేఖరి)

పి. వి. దాస్ గ్రంథాలయము

ఈనెల 18 తేదీన మా నంగీగడ్డి గ్రామమున సుమారు 500 మందిగల మహాజనసభ జరుపబడెను. తత్సభకు కృష్ణాజిల్లాబోర్డు డిలిగేట్ ప్రసిడెంటు పెదపింగు వెంకటనారాయణగారు అధ్యక్షత వహించిరి. కీ॥ శే॥ పి. వి. దాసుగారి స్మారక చిహ్నముగా వారిపేర గ్రంథాలయము తెరచిరి. మరియు యీదిగువ తీర్మానములు చేయబడెను.

1. దేశహితైకపరులై సంఘ సంస్కారకర్తలై కార్య శూరత్వముగలిగి మండలవాసులలో గణ్యులని పేరుగాంచిన కీ॥ శే॥ పినపాల వెంకటదాసుగారి అకాలమరణమునకు యీ సభవారు చింతించుచూ వారి కుటుంబమునకు మా సంతాపము తెలియజేయుచున్నాము.

2. 16 సరుగల కార్య నిర్వాహక సంఘము ఆంధ్రదేశ గ్రంథాలయ అధ్యక్షులగు అయ్యంకి వెంకటరమణయ్య పంతులుగారిని "పి. వి. దాస్ గ్రంథాలయము"ను గూడ ఆంధ్రదేశ గ్రంథాలయములతోబాటు దీనిని చేర్చింప ప్రార్థించుచున్నాము.

అమ్మలరామమూర్తి.

కీ. శే. మోచర్ల రామచంద్రరావు పంతులుగారు

గుడ్లవల్లేరు బ్యాంకు సానుభూతి

గుడ్లవల్లేరు సహకార భూమితనఖా బ్యాంకు ప్రారంభకులును మద్రాసు సెంట్రల్ ల్యాండు మార్టేజి బ్యాంకు ప్రెసిడెంటున్ను, ప్రజాసేవాగ్రగణ్యులును అగు కీర్తిశేషులైన సర్ దివాన్ బహదూర్ మోచర్ల రామచంద్రరావు పంతులుగారి మరణమునకు విచారసూచకముగ 18-5-1936 తేదిని గుడ్లవల్లేరు సహకారభూమి తనఖా బ్యాంకు మూయబడినది. (ఒ. వి.)

గుంటూరు

(స్వకీయవిలేఖరి)

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము

గుంటూరు, మే 20:—

గుంటూరుజిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సభ నేటిరోజు సాయంత్రము 4 గంటలకు దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారి భవనములో శ్రీయుత కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరిగెను.

కూలి సంరక్షణ సంఘ సభ్యులగు శ్రీయుతులు జొన్నలగడ్డ రామలింగయ్య ప్రతాప రామసుబ్బయ్య దుర్భా క్రిష్ణమూర్తిగార్లపై ప్రభుత్వమువారు ప్రస్సు యాక్టు దుర్వినియోగపర్చి నిర్బంధించినందున ప్రభుత్వచర్యను ఖండించుచు తాము నమ్మిన ఉద్యమమునందు జైలునకు వెళ్లినశ్రీరామలింగయ్య, రామసుబ్బయ్య క్రిష్ణమూర్తిగార్లను యీ సభవారు అభినందించుచున్నారు.

పై తీర్మానము ఎకగ్రీవముగా ఆమోదించిరి.

ఉయ్యూరు

(ఒక విలేఖరి)

గీతో పన్యాసములు

మే 18:—

మా గ్రామమున మ-రా-శ్రీ విన్నకోట వెంకట రత్న శర్మగారు సుమారారుదినముల నుండి విష్ణ్వాలయమున భగవద్గీతో పన్యాసామృతము చేసి శ్రోతల నానందాబ్ధిలో లాడించు నుండిరి.

పంచదార మిల్లు

మాయూరు మ॥రా॥శ్రీ రంగాపురము జమీందారు అడుసు మల్లి గోపాల కృష్ణయ్య వి. రామ కృష్ణ గార్ల నిరంతర కృషి ఫలితమగు మా పంచదార మిల్లీ సంవత్సరము జనవరి నుండి పని ప్రారంభింప బడి చెరుకు సప్లయి అయిపోవుటచే ఏప్రెలు ఆఖరునకు మూయబడినది.

రామమోహన ఆయుర్వేద కళాశాల - గుంటూరు

దరఖాస్తులు 29 జూను 1936 తేదీ లోపుగా నూత్న విద్యార్థులు రు 2-0-0 ప్రవేశ రుసుముతో కళాశాల ప్రిన్సిపాలుగారికి, గుంటూరునకు పంపుకొనవలెను.

ఈకళాశాలయందు, అలోపతి - ఆయుర్వేద, హోమియోపతి - ప్రకృతివైద్యములను - మనదేశమున బ్రచారమునలేక - అమెరికా జర్మనీ దేశములయందుగల విద్యుచ్చికిత్స - కశిరుకాచికిత్స ఆర్థిసమీకరణాది వైద్యములను సయితము గరపబడును - సంస్కృతము సహితము బోధింపబడి మద్రాసుప్రభుత్వమువారి శిరోమణి పరీక్షలకును విద్యార్థులకు శిక్షణ మొసంగబడును. ఆందలి విద్యార్థులను - ప్రభుత్వమువారి శిరోమణి పరీక్షలకును - నిఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠమువారి - ఆయుర్వేదాచార్య — ఆయుర్వేద విశారద-భిషక్ పరీక్షలకును ఆనువంశికాయుర్వేద విద్యాపీఠమువారి - వైద్యసార్వభౌమ పరీక్షలకును శిక్షణ మొసంగబడును. కళాశాలయం దుత్తీర్ణులయిన వారిని రిజిస్ట్రేషనుకు అర్హులుగ నొనర్పబడును. ఇతర వివరములను వేరుగ పోష్టు బిళ్లలు 0-1-6 పంపుచు తెలిసికొననను.

దరఖాస్తులు, ప్రా॥ డి. రంగాచార్యులుగారు,
N. D. D.Mc. Ph N. D.
ప్రిన్సిపాల్, రామమోహన కళాశాల, గుంటూరునకు పంపుకొనవలెను.

ప్రిన్సిపాల్.

అన్సారిగారి రామచంద్రరావుగార్ల మరణమునకు సానుభూతిసభ

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, మే 18:—

నిన్న సాయంత్రం 7గంటలకు అన్సారిపార్కునందు శ్రీయుతి అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను కీ॥ శే॥ డా॥ అన్సారీగారి మరణమునకు విచార సూచకసభను జరిపిరి. అందు వేదాంత్త శంభుశాస్త్రిగారు వద్దూరి అన్నపూర్ణయ్యగారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారలు అన్సారిగారి జీవితమును గురించి విపులముగా ముచ్చటించిరి. ఆఖరున కీ॥ శే॥ డా॥ అన్సారిగారి మరణమునకు విచారించుచూ వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని భగవంతుని కోరుచూ వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయవలెనని తీర్మానించిరి.

మరియు 16-5-34 తేదీని బెంగుళూరునందు చనిపోయినటువంటి మోచర్ల రామచంద్రరావు పంతులుగారిని గురించి విచారమును తెలుపుచు వారి ఆత్మకు శాంతి కలుగవలెనని భగవంతుని ప్రార్థింపుచూ వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయవలెనని తీర్మానించిరి.

ఒంగోలు తాలూకా యువజన మహాసభ

ఒంగోలు తాలూకా యువజన మహాసభ శ్రీ వి.వి. గిరిగారి అధ్యక్షతక్రింద ఒంగోలులో 1-6-36 సోమవారంనాడు జరుగును గాన ఒంగోలు తాలూకా యువకులును, ఇతర అభిమానులును తప్పక విచ్చేయ వలయునని కోరుచున్నాము.

దొడ్డవరం కామేశ్వరరావు,
షేక్ రహింతుల్లా
సంయుక్త కార్యదర్శులు.

నూతన శాసనసభల ఎన్నికలకు యేర్పాట్లు

ఓటర్ల జాబితాలను తయారుచేయుట ఎలెక్షన్ డిప్టి తహశీల్దార్లను నియమించుట

నంద్యాల, మే 6:—

నూతన రాజ్యాంగ సంస్కరణములక్రింద క్రొత్త ఓటర్ల జాబితాలు తయారుచేయుటకు కర్నూలు జిల్లాలో ఒక్కొక్క రెవిన్యూ డివిజనుకు ఒక్కొక్క ఎలెక్షన్ డిప్టి తాహశీల్దారును నియమించినారు. నంద్యాల డివిజనుకు నంద్యాల సబ్ మేజస్ట్రేటుగారగు యం. శేషగిరిరావు నాయుడుగారినిన్ను, మార్కాపురం డివిజనుకు బౌకు డిప్టి తాహశీల్దారుగారగు బి. వెంకటరమణయ్యగారినిన్ను, డోన్ డివిజనుకు ప్యాపలి డిప్యూటి తహశీల్దారగు ఛార్లస్ జానుగారినిన్ను, కర్నూలు డివిజనుకు కర్నూలు సబ్ మేజస్ట్రేటుగారగు న. పార్థసారథినాయుడుగారినిన్ను నియమించిరి. వారి స్థానములలో టి. క్రిష్ణస్వామినాయుడు, పి. చంద్రశేఖరశాస్త్రి, యస్. అబ్దుల్ గఫూరు సాహెబు, కె. ప్రకాశరావుగార్లను ఏర్పాటుచేసినారు.

(స్వ. వి.)

ఆంధ్రదేశ నిర్మాణ కార్యక్రమ విషయక మహాసభ

భారతదేశపు మొత్తముమీద జరుగు నిర్మాణ కార్యక్రమములలోను, దానిలోని వివిధ శాఖలలోను పనిచేయు ప్రచారకులను ఒకచోట చేర్చి వారి వారిపన్న అవకాశములను ధన, జన, సహాయ సంపత్తిని విచారించి నిర్మాణ కార్యక్రమమునకు సుస్థిరమైన పునాదుల నేర్పరచి ఆయా ప్రచారకులకు ఉత్సాహోత్తేజములను పురికొల్పి నిర్మాణ కార్యక్రమమును చిరస్థాయిగా ప్రతిష్ఠించుటకు యిప్పుడు అనుకూలమైన కృషిజరుగుచున్నది. ఈ ఉత్తమమైన కృషిని గాంధి సేవాసంఘము పూనియున్నది.

ఆంధ్రదేశములోకూడ నీ నిర్మాణ కార్యక్రమము కొంచెముగనో గొప్పగనో జరుగుచునే యున్నది. కొంతమంది ప్రచారకులుదాని అభివృద్ధికై తమజీవితములను అర్పించియున్నారు. కొన్ని సంస్థలుకూడ యేర్పడియున్నవి. ఎవరికి వారు యథోచితముగా తమశక్తి, అవకాశములనుబట్టి అనుకూల ప్రదేశములు... కృషి జరుపుచున్నారే గాని వీరిలో వీరు ఒకచోట సమావేశమగుటగాని, సంప్రదించుకొనుటగాని, పరస్పర సహాయము చేసికొనుటగాని యింతవరకు సంభవించియుండలేదు. గాంధి సేవాసంఘ మేర్పడి 18 యేండ్లైనను దానిలో ఆంధ్రులెవరును సభ్యులుగాచేరనేలేదు ఆంధ్రదేశము మొత్తముమీద జరుగు నిర్మాణ కార్యక్రమ వివరములను తెలుపగల వ్యక్తిగాని సంస్థగాని లేనేలేదు.

ఇట్టిస్థితిలో ఆంధ్రదేశమునందలి నిర్మాణకార్యక్రమ ప్రచారకులనందరను ఒక్కచోట సమావేశపరచి వారికిగలకార్య ధురంధరతను ధన జన సౌకర్యములను, ప్రజానుకూలతను, వారికి ముందు లభింపగల అవకాశములను తెలిసికొనుటయు, ఈ కార్యక్రమమున సలహా సహాయముల నిచ్చుటయు అవసరమని తోచుచున్నది.

రెండుమూడు రోజులు ఒక్కచోట దీనిలో శ్రద్ధగలవారు సమావేశమై యొండొరుల పరిచయమొనర్చుకొనుటయు, ఒండొరుల కార్యక్రమముల తెలుపుకొనుటయు, సంప్రదింపు చేసికొనుటయు జరుపవచ్చును.

ఈ పైఅభిప్రాయములను తెలుపుచు ఆంధ్రదేశములోని కొందరు ప్రముఖులకు మేము గతయేప్రియల్ నెలలో వుత్తరములు వ్రాసియుంటిమి. వారిలో సగము మందికిపైగా యిట్టి మహాసభ జరుపుట అవసరమని తెలుపుచు జవాబులు యిచ్చిరి.

ఈవిషయము ననుసరించి గాంధి సేవాసంఘ అధ్యక్షులైన బాబు కిశోరిలాల్ మశ్రూవాలాగారికి వ్రాయగా వారు దీనిని ఆమోదించి సభా సమయమునకు విచ్చేయుప దయతో నంగీకరించిరి.

ఇట్టి సభను బెజవాడ సమీపమునన్నున్న గుణదల ఖద్దరు సంస్థానములో జూలైనెల రెండవ వారమున సమావేశ పరచుట మా వుద్దేశ్యమై యున్నది. నిర్మాణ కార్యక్రమములో చేరిన ఖద్దరు, హిందీ, జాతీయవిద్య, గ్రామసేవ గ్రామోద్యోగ సంఘము, హరిజనసేవ, ఆశ్రమజీవనము, శాంతిసేవ మొదలగు శాఖలలో ప్రత్యక్షముగా పనిచేయువారును, ఆయాశాఖాభిమానులును యీ సమావేశమునకు రాప్రార్థితులు. సరియైన తేదీలు నిర్ధారణచేసి ఆహ్వానములను ప్రత్యేకముగా ముందు పంపెదము. ఈలోపల ప్రచారకులు, అభిమానులు ఆయాశాఖలపై అవసరమైన సంజాయిషీని సమకూర్చుటకు దీనిని ప్రచురించుచున్నాము. ఇందు విషయమై యోచించుచున్న వారందరును తమ యోచనలను, అనుభవమును తాము చర్చకు తేదలచిన హంశములను యీ నెలాఖరులోపల మాకు పంపవలెను.

అడ్రసు:—ఖద్దరు సంస్థానము, బెజవాడ.

గొల్లపూడి సీతారామశాస్త్రి,
బెజవాడ, ౧౧-౫-౩౬.
పుష్పలూరి వెంకటకృష్ణయ్య,
ఖద్దరు సంస్థాన ట్రస్టీ.

బరంపురం లేఖ

ఒరిస్సా ప్రధానస్థానము - గవర్నరుగారి రాక - ఇంటర్వ్యూలు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, మే 18:—

నూతన ఓఢ్రరాష్ట్రమునకు ప్రధానసగర నిర్మాణముగూర్చి స్థలనిర్ణయముచేయుటకుగాను చూడబడుచున్న ప్రదేశములలో నొకటిగ ఏర్పాటుచేయబడిన రొంగైలుండా అనుస్థలము, బరంపురం ఛత్రపురం, గోపాలపురం కెవులకు కేంద్రముగ నున్నది. దీనిని తాము స్వయముగ స్పష్టముగ చూచి వివరములను తెలుసుకొనుటకుగాను ప్రయివేటుగ క్రొత్తగవర్నరు సర్. జాన్ ఆస్పెన్ హబ్బక్‌గారు, తమ సతీమణితోను, జె. ఎస్. విలేకాక్‌తోను, స్టాలార్డ్‌తోను 16 తేదీ ఉదయము 9 గంటలకు ఛత్రపురములోని కలెక్టరుగారి బంగాళాకువచ్చి, మరికొంచెముసేపటిలోనే కారులపై బయలుదేరి, రొంగైలుండాకు వెళ్లిరి. ఛత్రపురములో పంచాయతీబోర్డువార్లు జండాలు తోరణములు ఆర్చీలు స్వాగత సూచకముగ కట్టియుండిరి. జె. ఎ. రహీముగారు, ఐ. సి. యస్. బరంపురం సబు కలెక్టరయ్య, నాగిరుద్దీన్‌గారు, ఎక్సిక్యూటివు ఇంజనీరును, జిలా ఆరోగ్యశాఖాధికారి డాక్టరు జి. మిశ్రోగారును, దియానిధి పట్నాయకు, తహసీల్దారు గారును ఉండిరి. గవర్నరుగారు ప్రత్యేకముగ గురుతుగ కేటాయింపబడిన హద్దులలోని ప్రదేశ మంతటను నడచియే స్వయముగ మారి సవివరమగుస్థల విశేషములను కనుగొని తెలుసుకొనిరి. తమ అభిప్రాయములను గాని, నిర్ణయములను గాని ఎంతమాత్రము సూచించలేదు, పలుకలేదు, స్వష్ట సరుప లేదని చెప్పనేఅక్కరలేదు. మరల ఛత్రపురమునకు ఉదయము 9-40 కి తిరిగి చేరుకొనిరి. గవర్నరుగారును వారిపార్టీయును జిల్లాకలెక్టరు ఫుడ్‌గాతోను, జిల్లా పోలీసు సూపరింటెండెంటు జియా ఉద్దీన్ గారితోను, కలసి భోజనము చేసిరి. సాయంకాలము 5½ కు బయలుదేరి బారకూతనకు వెడలిపోయిరి. గవర్నరుగారితో యీక్రింది వారుసందర్శన సంభాషణములు చేసినట్లు తెలియుచున్నది:—

రా॥ సా॥ మండా వెంకట అప్పారావుగారు. శశిఘామణరథోగారు, రా॥సా॥ పాకల వెంకట నారాయణరావుపాత్రులుగారు (బరంపురంనునిసిపలు చెయిర్మాను) రామకృష్ణధోలీంగరాజపాణిగ్రాహిగారు (గంజాంజిల్లాన్యాయవాదుల సంఘ ప్రతినిధులు) ధారాకోటరాజావారు. అభిమన్యు పట్నాయికుగారు పాట్నా హైకోర్టుయొక్క సర్క్యూటుకోర్టు (సంచార విచారణయెర్పాటు) బరంపురమునకు కూడ ఏర్పరచవలయునను న్యాయవాదులయొక్కయు కోర్టులలో తిరుగు వారందరియొక్కయు, అభిప్రాయములను కోరికలను గంజాంజిల్లా న్యాయవాదుల సంఘము తరపున ప్రతినిధులిద్దరును గవర్నరుగారికి చెప్పుటకు అవకాశమీయబడినదట. సర్క్యూటు కోర్టుఇంతవరకు కటకమున కూడుచుండెడిది. ఒరిస్సా కొఱకు ఒకహైకోర్టు గూర్చియు, లేక, వొక ఫీఫ్‌కోర్టు గూర్చియు కూడ ప్రశ్నలను గవర్నరుగారు విచారింతురని ఆసింపబడుచున్నది. కొందరు ప్రధానసగర నిర్మాణముగూర్చియు, బరంపురం మ్యునిసిపల్ చెయిర్మనుగారు పట్టణమును గూర్చియును, కూడ చెప్పుకొనినట్లు తెలియుచున్నది.

గంజాంజిల్లా కాంగ్రెసుసంఘసభ

చీకటి ఎస్టేటులోని కృష్ణపురమున 20 తేదీని సాయంకాలము 6 కు గంజాం ఉత్కళజిల్లా కాంగ్రెస్ సంఘసమావేశము ఏర్పాటుచేయబడినది, కాంగ్రెస్ పావలాసభ్యులను చెర్పుట, రాబోవు శాసనసభ జిల్లాబోర్డు ఎన్నికలు, పండిత జవహర్లాలుగారి గంజాము సంచారములకొఱకు కాంగ్రెస్ తీర్మానములు మొదలగు అనే, విషయములు చర్చింపబడి భావి కార్యక్రమము దిట్టపరచుకొనుటను గూర్చిన ప్రయత్నములు చేయబడ నున్నవని తెలియుచున్నది.

జిల్లా సేవాసమితి బాలభటసంఘము

భారతజాతీయ కేంద్రస్థానమగు అలహాబాదు నుండివచ్చిన ఆర్గనైజింగు కమిషనరగు డి. ఎల్. ఆనందరావుగారును, ఇతర ఉద్యోగులును పళాలొదియాపాదొరొగ్రామములో డా॥ పి. గోవిందరాజులు నాయుడుగారి ఆశ్రమ బంగాళా ఆవరణములో నడుపుచుండిన 10 రోజుల స్థానికమితిగల స్కౌటు మాస్టరుల ట్రెయినింగుక్యాంపు (శిక్షణ శిబిరము) యొక్క ముగింపు ఉత్సవము బరంపురం పురపాలకసంఘ భవన ఆవరణమున 16 తేదీ సాయంకాలం 5 నుండి 8 వరకు జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు సి. ఎ. మార్టిన్‌గారు, ఎల్. ఆర్. సి. పి. ఎమ్. ఆర్. సి. ఎస్. ఐ.ఎమ్.డి. అధ్యక్షతక్రింద జయప్రదముగ జరుపబడెను. దొరగారి సతీమణి సర్టిఫికేటులను పంచియిచ్చెను.

శిబిరమునా రందరును 15 వ తేదీని బరంపురమునకు సుమారుమైలోనున్న సుకుండాకు ఎక్స్‌కర్షను వెళ్లియుండిరి.

16 ఉదయమున ఇన్‌వెస్టిచర్ సెరిమొనీ జరిగెను. డి. ఎల్. ఆనందరావుగారు, గంజాం జిల్లా స్కౌటు కమిషనరు డా॥ పి. గోవిందరాజులుగారును, ఉపన్యాసములు చేసియుండిరి.

సాయంకాలపు ఆఖరు కార్యక్రమావళిలో సేవాసమితి స్కౌటు పతాకము ధ్వజారోహణమును, జండాపాటయు, శిక్షణ శిబిరముగూర్చి సాధారణకార్యదర్శి ఉమాచరణ పట్నాయికగారు, ఎమ్. ఏ. బి. ఎల్., క్లుప్తముగ ఆశువుగ కార్యనివేదనము చేయుటయు. శిబిరములో శిక్షణ నొందిన వారివలన స్కౌటు విద్దెల ప్రదర్శనములును, సేవాసమితి స్కౌటింగు ఉద్యమముగూర్చి డా॥ పి. జి. డి. ఎల్. ఏ గార్ల ఆంగ్ల ఉపన్యాసములును, అఖిలభారత సేవాసమితి శరీర పరిశ్రమ బోధనాధికారి ఎమ్. వి. దేవనాల్కర్‌గారు చెట్టుకుకట్టిన పేముబెత్తపు తాడును పట్టుకొని పైకి ఎగబ్రాకుచు వివిధమగు చక్కని ఫీట్లు చేయుటయు, హిందూ స్కౌటరు ఆర్. కె. వర్మగారు, బి. ఏ. మోటారుకారును ఎగుటనుండి ససపము (గడ్డపార) సహాయముతో నడువకుండ మూడుమార్లు నిరోధించి నిలిపివేసిన ఫీటును, పెద్ద బరువయిన సున్నపుగానుగ రాయిని ఛాతీపై నెక్కించుకొని దానిపై సుత్తెలతో రాళ్లు పగుల కొట్టించుకొనిన ఫీటును, 6 గురు పెద్దమగవారు ఎక్కిన బండి నొకదానిని కడుపుపైనుండి పోనిచ్చుకొనుటయు, యోగ వ్యాయామాభ్యాసము వలన గుండెలు కొట్టుకొనుటను కొంతసేపు ఆపివేయుటయు, కొంతసేపు నాడి ఆపివేయుటయు, ఒకనాడి త్వరితముగను ఇంకొకచేతినాడి నిదానముగను, రెండును త్వరితముగను రెండును నిదానముగను కొట్టుకొనజేయుటయు, ముందుకు స్కౌటు మాస్టరుగ పనికిరాగలరను యీ క్రింది వారికి తాత్కాలిక (ప్రొవిజనల్) సర్టిఫికేటులు యిచ్చుటయు (1. మాధవజెన్నా, 2. ఎస్ గోపాల కృష్ణరావు, 3. ఆర్. శ్రీరామమూర్తి, 4 బి. పండా, 5 రఘునాథపురోహిత 6. చంద్రహాసచౌదరి. 7. యు. సి. పట్నాయకు 8. పి. వి. రమణ, 9, ఎ. సూర్యనారాయణ, 10. పున్నయ్య, 11. జ. లక్ష్మీనారాయణ- 12 కె. అప్పల నరసింహం, 13. పి. నరసింగరావు. 14 ఎమ్. సీతారామయ్య, బి. ఏ, 15. హరిహరసాహు, 16. నారాయణస్వామి, 17, రామం, 18 కృష్ణమూర్తి, 19. కె. వెంకటరావు, 20. పి. జి. రామకృష్ణగార్లు) అన్యక్షులు యుపన్యాసమున తమ అపరిమితానందమును వెల్లడించుటయు, సేవా సమితి బాలభటోద్యమమునకు సంపూర్ణ అంగీకార సుముఖభావముల ప్రకటించి ప్రశంసించుటయు, భారత దేశము లోనిది నిశ్శంశయముగా శ్రేష్ఠమైనదని ఉద్యమమునుటయు, కార్యకారిగనుండి బాగుగా నాటుకొనవలెననియు, నేటిప్రదర్శనములు యోగవ్యాయామ బలాది పరీక్షల విజయములు ఆశ్చర్యము గొలుపునవిగనున్నవని మిక్కిలి కొనియాడుటయు, సేవాసమితి ఉద్యమము సదాసర్వజన ప్రోత్సాహనీయమని చెప్పుచు, పురపాలక సంఘము వారిని చైర్మన్ కమిషనర్లను ప్రశంసించుచు, మునిసిపల్ స్కూళ్ల ఉపాధ్యాయులను 13 గురిని శిక్షణకు బంపి ధనసహాయమును జేసినందుకు వారికి ధన్యవాదములిచ్చియు అధ్యక్షులు ముగించినపైన వెలువలి వీరరాఘవస్వామిగారు, బి. ఎ. ఎల్. టి, కాన్సిల్లరు సభాధ్యక్షులకు వారిపతికి మార్టిన్ దంపతులకును, ఈ కార్యములన్నిటికి ప్రధాన ప్రారంభకులగు డా॥ పి. గోవిందరాజులుగారికిని, కార్యదర్శియు, సి. పట్నాయకుగారికిని, మోచర్ల సీతారామయ్య ప్లీడరుగారికిని, పురపాలక వర్గాధిపుల ధనసహాయమునకును, ప్రథమ చికిత్స ప్రజారోగ్యములగూర్చి శిబిరములో ఉపన్యాసములిచ్చి బోధకావించిన మ్యునిసిపల్ హెల్త్ ఆఫీసరు ఐ. వి. గోపాలరావు డాక్టరు గారికిని, సభాధ్యక్షులగు పౌరులు పెద్దలు స్త్రీ పురుషులకును వందనములు అర్పించిరి, కృతజ్ఞత దెలిపిరి. స్కౌటు జండా కీర్తనములయిన తర్వాతను, పతాక అవరోహణమగుటతోను నాటి సభ ముగిసెను.

మకరధ్వజరసాయనము

కుష్ఠువ్రణాన్ తగ్గించి రక్తమును శుద్ధిపరచి రతిమందు అతి శీఘ్రస్కలన మవుటకు మార్పి దేహమునకు కాంతి, బలము, యింద్రియపుష్టి రక్తవృద్ధి మెదడుకు బలము, మిక్కిలి రతిదార్ఢ్యతను గలుగజేసి రతి కాలమునందు వీర్యమును చాల వరకు నిలుపును 60 మాత్రలు సీసా 1-కి 8-8-0 పోస్టేజీతో కేటలాగు పుస్తకము

పి. ఆర్. మెడికల్ హాల్
రామచంద్రపురం, (తూర్పు గోదావరి.)
60-2)


గనేరియామిక్చర్
యింజక్షనులు, పిచికారీలు లేవు
మూడుదినములలో చురుకు
మంటపోవును, సీసా 1కి రు.3-0-0
దీర్ఘవ్యాధి ఒకసీసా లోకుకురును
సీసా 1కి రు.3-0-0
ప్రభుత్వ
(రిజిష్టర్డు)
స్త్రీలశ్వేతరక్తకు సుమవ్యా
లకు, ఋతుభేదములక

బ్రిటనురక్షణము

యుద్ధసామగ్రి నిర్మాణావశ్యకము

సర్ థామస్ ఇన్స్కిపుగారి ప్రకటనము పార్లమెంటులో చర్చ

లండను, మే 21:—

నేటిదినము పార్లమెంటుసభలో సంరక్షణ శాఖ మంత్రి సర్ థామస్ ఇన్‌స్కిపుగారు దేశ సంరక్షణపు టేర్పాటులకు కావలసిన ఖర్చులను సభవారు మంజూరి చేయవలయునని ఉపపాదించుచు ఇట్లు చెప్పిరి:—

ఐరోపాఖండమునందలి రాజకీయములు విషమ రూపము దాల్చుచున్నవి. పరిస్థితులు వేరువిధముగ పరిణమించి యుద్ధభయ మేర్పడినచో, యుద్ధసన్నాహమును గావించుకొనుటకు వ్యవధి యుండదు. కావున గొప్పయుద్ధమునకు అవసరమగు సామగ్రిని ఉత్పత్తిచేయుపనిని 24 గంటల నోటీసుతో ప్రారంభించుటకు అన్ని ఏర్పాటులను గావించుట అవసరమగుచున్నది. దేశకాల పరిస్థితులను గుర్తెరిగి ప్రభుత్వమువారీ విషయమై తగు ఏర్పాటులను గావించుచున్నారు.

ఇంతవరకు శాంతిసమయములకు అవసరమైన ఆయుధసామగ్రిని తయారుచేయుచున్న కంపెనీలకు పెద్ద ఆర్డరులనిచ్చుటకు ప్రభుత్వమువారు ప్రారంభవిచారణ సలిపియున్నారు. 400 కంపెనీల యంత్రాగారములను ప్రభుత్వప్రతినిధులు పరిశీలించిరి. ఏయే యంత్రాగారములందు ఏ సామగ్రి తయారుచేయవచ్చునో వివరములు తెలుపు పట్టికలు తయారుచేయబడినవి. అవసరమేర్పడగానే అన్ని యంత్రాలయములందును పనులు ప్రారంభింపబడును. ఉత్పత్తి ఎన్నియోరెట్లు అధికము చేయబడును.

యంత్రసామగ్రి, వైరుగాజును సప్లయిచేయుటకు ప్రభుత్వము వారు త్వరలో నే కాంట్రాక్టుల నిచ్చెదరు. ఇతర ఆర్డరులకు ముందుగ ప్రభుత్వమువారిచ్చు ఆర్డరులకు సప్లైచేయవలయుననుమరతు ఈ కంట్రాక్టులయందు చేర్చబడును. మనకు కావలసినంత వైరుగాజును తయారుచేయుటకు కనీసము 4 లేక 5 నెలల కాలము పట్టును. యంత్రసామగ్రులను తయారుచేయుటకు ఇంకను కొంతకాలము అధికముగపట్టును. ప్రభుత్వమువారు విమానముల సంఖ్యను, వైమానికుల సంఖ్యను అధికముచేయుచున్నందున నూతనవిమానాశ్రయములను నిర్మింపవలసి యుండును. కొన్ని నూతన భవనములను ప్రభుత్వపుఖర్చుపై నిర్మింపవలయునని కొన్ని కంపెనీలకు కాంట్రాక్టులివ్వబడును. ఈవిధమున మామూలు వ్యాపారమునకును, పరిశ్రమల ఉత్పత్తికిని ఎట్టి అవాంతరము ఏర్పడనివిధమున, దేశసంరక్షణకు అవసరమగు సామగ్రిని ఉత్పత్తిచేయుటకై తగు ఏర్పాటులు గావింపబడును. అంతేకాక పరిశ్రమాధికారులు ఎక్కువలాభములను సంపాదింపకుండు విధమున తగు కట్టుదిట్టములు గావింపబడును, యుద్ధనావల నిర్మాణముగురించియు, నావికాదళపు వైమానిక శాఖను వృద్ధిచేయుటను గురించియు ప్రభుత్వమువారు తగు ఏర్పాటులు గావించుచున్నారు. యుద్ధసమయములందు ప్రజలకు ఆహారపదార్థముల సప్లైవిషయమై ఎట్టి ఇబ్బందులు కలుగకుండునట్లు తగు ఏర్పాటులనుగురించిన విషయమై సూచనల నొసగ సర్ విలియం బీవరిడ్జిగారి అధ్యక్షతను ఒక ఉపసంఘము నియమింపబడినది. వర్తకపు నావలను, నగరములందలి ప్రజలను యుద్ధసమయములందు సంరక్షించుటకు అవసరమగు ఏర్పాటులనుగురించికూడ ప్రభుత్వమువారు శ్రద్ధతో ఆలోచించుచున్నారు."

చర్చిలుగారు

పిమ్మట చర్చిలుగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:— దేశ సంరక్షణము విషయమై ప్రభుత్వమువారు గావించుచున్న ఏర్పాటులలో ముఖ్యమగు లోప మొకటి యున్నది. యుద్ధసామగ్రి సప్లయి ఏర్పాటులుగావించు అధికారము సైనిక వ్యవహారములను పరిష్కరించు బాధ్యత ఒకరికే యుండుట ఉచితముగాదు. సంరక్షణ శాఖ మంత్రియగు సర్ ఇన్సు కిస్‌గారు ఒకవైపున మధ్యధరా సముద్రమునందలి రేవుల సంరక్షణపు టేర్పాటుల సమస్యను పరిష్కరింపవలసియున్నది. మరియొకవైపున రష్యాతో సైనిక విషయములందుండవలసిన స్నేహసంబంధములగురించి ఆలోచించవలయును. అంతేకాక నగరవాసులను శత్రువుల బాంబులనుండియు, విమానములద్వారా వచ్చు శత్రుసేనల బారినుండియు సంరక్షించు విషయమై బాధ్యత వహింపవలయును. ఆ బాధ్యతలు చాలవని కాబోలు యుద్ధసామగ్రి సప్లయి బాధ్యతకూడ వీరికి అంటగట్టబడినది. కడచిన సంవత్సరమునందుకన్న ఈసంవత్సరమున శాంతికి భంగము కలుగజేయగల విషమ పరిస్థితులు అధికమైనవి. ప్రభుత్వమువారు ఎంతత్వరితముగ పనులు జరిపినను దేశము యుద్ధమునకు సిద్ధమగుటకు కొన్ని నెలలు పట్టును. ఆవ్యవధి కాలములో ఐరోపా ఖండమునందలి పరిస్థితులు మరింత విషమరూపము దాల్చి యుద్ధమే ప్రారంభము కావచ్చును. దేశీయులు ఎట్టి సంరక్షణము లేక కొంతకాలమువరకు అపాయమునకులోనుకావచ్చును. కావున ఆయుధ సామగ్రి సప్లయి విషయమై ప్రత్యేకముగ ఒకమంత్రి నేర్పరచి, వారికి తోడ్పడ పరిశ్రమలయందున్న యువకులను 10 లేక 12 మందిని ఒక ఉపసంఘముగ నేర్పరచి, ఆయుధ సామగ్రి సప్లయి విషయమై బాధ్యత వీరి కివ్వవలయునని సూచించుచున్నాను.

అబిసీనియా శాంతి సంరక్షణము

విదేశ రాజ్యముల సేనలు అనవసరము ఇటలీ అధికారుల సూచన

లండను, మే 21:—

అబిసీనియాయందలి తమ జాతివారిని సంరక్షించుటకై, బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములు, యుద్ధము ప్రారంభముకాగానే అధికముగ కొంతమంది సైనికులను పంపియుండిరి. యుద్ధము అంతమొందినదనియు, అబిసీనియాలో ఇటలీ అధికారులు శాంతిని స్థాపించిరనియు, అందుచే బ్రిటిష్ ఫ్రాన్సు ప్రభుత్వములు తమ సైనికుల సంఖ్యను తగ్గించుట ఉచితమనియు ఇటలీ అధికారులు సూచించిరి. అడిస్ అబాబాలో విదేశముల రాయబారులకును ఇటలీ అధికారులకును పరస్పర సంబంధములు సౌమ్యముగ లేనందున, ఇంకను చిక్కు పరిస్థితులను కలుగజేయకూడదను ఉద్దేశముతో ఇటలీ అధికారులు తమ అభిప్రాయమును సంభాషణలయందు స్పష్టపరచిరనియు, ఆ విషయమై అధికారరీత్యా లేఖ పంపబడలేదనియు తెలియుచున్నది.

అడిస్‌అబాబా బ్రిటను కాన్సులు కార్యాలయమును సంరక్షించుటకై బ్రిటిష్ సైనికుల దళ మొకటియున్నది. యుద్ధము ప్రారంభముకాగానే భారతదేశమునుండి కొంతమంది సిక్కు సైనికులు పంపబడిరి రైలుమార్గమును సంరక్షించుటకై అరెడావ నగరమున 150 మంది ఫ్రాన్సుసైనికులున్నారు యుద్ధము ప్రారంభమైనప్పుడు ప్రత్యేకముగ పంపబడిన సైనికులను మరల అబిసీనియా నుండి పంపివేయవలయునని ఇటలీ అధికారులు కోరుచున్నారు.

కాని అబిసీనియాలో స్థిరమగుశాంతి ఏర్పడలేదనియు అందుచే ఈ పరిస్థితులలో అడిస్ అబాబాయందలి సిక్కులదళము కొంతకాలము అచ్చటనే యుంచవలయునని బ్రిటిష్‌ప్రభుత్వము వారి ఉద్దేశమైయున్నట్లు తెలియుచున్నది.

రైల్వేమార్గమును సంరక్షించుటకై డిరెడావ యందలి ఫ్రాన్సుసైనికుల సంఖ్యనుకూడతగ్గించు ఉద్దేశము ఫ్రాన్సుప్రభుత్వమువారికిలేదని తెలియుచున్నది.

గ్రాండి-వాన్సిటార్టుగార్ల సంభాషణలు

లండను, మే 21:—

లండను నగరమునందలి ఇటలీ రాయబారి సీనరుగ్రాండిగారు బ్రిటను విదేశాంగశాఖ సహాయకార్యదర్శి సర్ రాబర్టు వాన్సిటార్టుగారిని నేటిదినము మధ్యాహ్నము సందర్శించి అబిసీనియా సమస్యవిషయమై మాట్లాడిరని తెలియుచున్నది. ఈ సంభాషణలకు సంబంధించిన పూర్తి వివరములు తెలియకున్నను, ఆఫ్రికాయందుగాని మరి ఇతర ఏ ఖండమునందుగాని బ్రిటనుహక్కులకు మినహాయింపు ఏర్పడువిధమున చర్యతీసికొనవలయునను ఉద్దేశము ఇటలీప్రభుత్వమువారికి లేదని గ్రాండిగారు స్పష్టపరచినట్లు తెలియుచున్నది.

బడోగ్లియోగారు ఇటలీకి ప్రయాణమగుట

రోము, మే 21:—

వెంటనే రోమునగరమునకు రావలయునని మసులోనిగారు మార్షలు బడోగ్లియోగారికి తంతివార్తపంపిరని తెలియుచున్నది. నేటిదినము మధ్యాహ్నము బడోగ్లియోగారు అస్మారాకు ప్రయాణమై వెళ్లెదరు. అస్మారానుండి స్టీమరులో ఇటలీకి వెళ్లెదరు.

మంత్రివర్గ సమావేశము

ఈనెల 30-వ తేదీన ఇటలీ మంత్రివర్గ సమావేశము జరుగును. ఈలోపుగనే బడోగ్లియోగారు రోముచేరెదరు. యుద్ధమువల్లకలిగిన అలసటకు విశ్రాంతి తీసికొనుటకై వీరు ఇటలీకి వచ్చుచున్నారని కొందరు చెప్పుచున్నారు. కాని ఐరోపాఖండమున యుద్ధభయ మేర్పడుచుండుటచే సైనికపుటేర్పాటుల విషయమై వీరితో సంప్రదించవలయునని మసులోనిగారు ఉద్దేశించినట్లు తోచుచున్నది. ఆంక్షల విధానమువల్ల ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు అంతమొంది యుద్ధభయము పూర్తిగ తొలగిపోవునంతవరకు వీరు ఇటలీలోనే యుండెదరని ఊహింపబడుచున్నది. కాని సాధ్యమైనంతవరకు పరిస్థితులు విషమరూపము దాల్చకుండునట్లు పని చేయవలయుననియే మసులోనిగారి ఉద్దేశమై యున్నట్లు తెలియుచున్నది.

ఆంక్షలు అమలునందుంచిన దేశములకు బెదరింపు

రోము, మే 21:—

సీనరు గ్రాండిగారు రోము పత్రికయందీ క్రిందిధమున ఒక వ్యాసమును ప్రకటించిరి:—

ఇటలీ ప్రభుత్వమువారు గొన్ని దేశములతో వర్తక విషయములకు సంబంధించిన ఒడంబడికలను గావించుకొని యుండిరి. ఆంక్షలను అమలునందుంచిన రాజ్యములతో గావించుకొనిన ఇట్టి ఒడంబడికలు ఆంక్షల విధానము వల్ల రద్దయినవని పరిగణింపవలెను. ఆంక్షల అమలునందుంచిన రాజ్యములతో వ్యాపార విషయములందు ఎట్టి సంబంధము లేని విధమున దేశమునకు కావలసిన వస్తువులను దేశమునందే ఉత్పత్తిచేసికొనుటకై ఫాసిష్టు ప్రభుత్వమువారు తగు ఏర్పాటులు గావించుకొనుచున్నారు. ఈఏర్పాటుల ననుసరించియే భావికాలమున ఇటలీ ప్రభుత్వమువారు ఆంక్షలను అనుసరించిన ఇతరదేశములతో వర్తకపు టొప్పందములను గావించుకొనెదరు.

గ్రాజియానిగారు అడిస్‌అబాబాచేరుట

రోము, మే 21:—

దక్షిణ రంగమునందలి ఇటలీసేనల నాయకుడగు జెనరలు గ్రాజియానిగారు నేటిదినము విమానముద్వారా అడిస్ అబాబా నగరము వచ్చిచేరిరి. బడోగ్లియోగారు వీరికి స్వాగత మొసగిరి.

డండంబుల్లెటులనప్లయి

ఇటలీ కాన్సులుజెనరలు ప్రకటన

కలకత్తా, మే 21:—

కలకత్తాయందలి ఇటలీ కాన్సులు జెనరలుగారీక్రింది ప్రకటన గావించుచున్నారు:—బ్రిటను వర్తకులు అబిసీనియనులకు డండంబుల్లెటులను సప్లయిచేయుచున్నారని ఏప్రెలు 30వ తేదిన ఇటలీ ప్రభుత్వమువారు సమితిసంఘమునకు ఒక ఆక్షేపణలేఖ పంపియుండిరి. తమ ఆక్షేపణను బలపరచుటకై ఇటలీ ప్రభుత్వమువారు 48 డాకు మెటులను పంపిరి.

ఏయే ప్రాంతములందు డండంబుల్లెటు లుపయోగింపబడినదియు, ఈ బుల్లెటులవల్ల గాయములుచెందినవారి పేర్లు, వైద్యుల సర్టిఫికేటులు, గాయముల ఫోటోగ్రాఫులు, ఇటలీసైనికులు స్వాధీనపరచుకొనిన డండంబుల్లెట్లు, వాటిపై అంటించబడిన చీట్లు ప్రేడుమూర్కులు ఈడాకుమెంటుల యందుచేరి యున్నవి.

అబిసీనియా సమస్యా పరిష్కారము

లండను, మే 21:—

అబిసీనియాసమస్యను పరిష్కరించువిషయమై ఇటలీప్రభుత్వమువారి తరపున సీనరుగ్రాండిగారు బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములకు కొన్నిసూచనలు తెలిపిరనువార్త నిరాధారమైనదనియు, ఫ్రాన్సులో నూతనప్రభుత్వ మేర్పడునంతవరకు ఈ విషయమై ఎట్టిచర్య తీసికొనవలయునను ఉద్దేశము ఇటలీప్రభుత్వమువారికి లేదనియు ఇటలీ రాయబారి తెలుపుచున్నాడు.

చక్రవర్తి స్వాతంత్ర్యమునకు మినహాయింపు

ఈడెనుగారి ప్రకటన

రగ్బీ, మే 21:—

నేటి దినము పార్లమెంటుసభలో ఒకసభ్యుని ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు విదేశాంగమంత్రి ఈడెనుగారిట్లుచెప్పిరి:— అబిసీనియా చక్రవర్తిగారు ప్రస్తుతము బ్రిటిష్ పరిపాలనమునకు లోబడిన దేశములందున్నంతకాలము యుద్ధకార్యములకు గడంగకూడదను మరతుమాత్రము విధింపబడినది. ఇంతకన్న చక్రవర్తి స్వాతంత్ర్యమునకు ఎట్టి అవాంతరము కలుగజేయబడలేదు. చక్రవర్తిగారు ఇంగ్లండునకు వచ్చువిషయమై ప్రత్యక్షముగగాని పరోక్షముగగాని ఎట్టి ఆటంకములును గావింపబడలేదు.

మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మిచ్చుచు పశ్చిమ అబిసీనియా రాష్ట్రములను ఇటలీ సేనలు ఇంకను స్వాధీనపరచుకొనలేదనియు, ఇచ్చట శాంతిని స్థాపించుటకై అబిసీనియా ప్రభుత్వమువారు తగు ఏర్పాటులు గావించుచున్నారనియు, గోరనగరమునందలి బ్రిటనురాయబారిఅబిసీనియా అధికారులతో సంప్రదించుచున్నారనియు ఈడెనుగారు చెప్పిరి.

ఆఫ్రికా-పాలెస్టైను

బ్రిటను విధానము గురించి బాల్డ్విను గారి ప్రకటన

లండను, మే 21:—

నేటిదినము పార్లమెంటు సభలో నేషనలు లేబరుపక్షపు సభ్యుడగు లెక్కిగారు ఈ క్రింది ప్రశ్న నడిగిరి:—ఇటలీ ప్రభుత్వమువారు అబిసీనియ రాజ్యమును పూర్తిగ స్వాధీనపరచుకొని పరిపాలనము జరుప తీర్మానించుకొనినట్లు స్పష్టముగ తెలియుచున్నవి. ఇటలీ ప్రభుత్వమువారి నిర్ణయము, ఆఫ్రికా పాలెస్టైను దేశములందు బ్రిటిష్ అధికారమునకు అపాయకరమైనదిగ నున్నది. కావున ఈజిప్టు పాలెస్టైను వ్యవహారములందు ఇటలీ ప్రభుత్వమువారు జోక్యము కలుగజేసికొనుటకు బ్రిటిషు ప్రభుత్వమువారు శత్రుకార్యముగ పరిగణించెదరనియు తదనుగుణ్యమగు విధమున చర్య తీసికొనెదరనియు బ్రిటిష్ ప్రభుత్వమువారు స్పష్టపరచెదరా యని ప్రశ్నించుచున్నాను? ఈజిప్టు ప్రభుత్వమువారి సలహాపుచ్చుకొని సూయజుకెనాలు సంరక్షణము విషయమై ప్రభుత్వమువారు ప్రత్యేకముగ ఏర్పాటులు గావించెదరాయని ప్రశ్నించుచున్నాను."

ఈ ప్రశ్నకు బాల్డ్విను గారు ప్రత్యుత్తర మిచ్చుచు ఇట్లు చెప్పిరి:—1922 వ సంవత్సరమున బ్రిటిష్ ప్రభుత్వమువారు ఈజిప్టు పై తమ కుగల ప్రొటెక్టరేటు అధికారమును మానుకొనిరి. ఈజిప్టు స్వాతంత్ర్య దేశ మను విషయము ఇతర రాజ్యములకు తెలుపబడెను. ఇతర రాజ్యముల వారు ఈజిప్టు వ్యవహారములందు జోక్యము కలుగజేసికొనుట, ఈజిప్టు స్వాతంత్ర్యమునకు భంగము కలుగజేయ కార్యములు సలుపుట శత్రుకార్యములగ పరిగణింపబడుననియు, అట్టి కార్యములను బ్రిటిష్ ప్రభుత్వమువారు ప్రతిఘటించెదరనియు స్పష్టముగ 1922 సంవత్సరమున బ్రిటిష్ ప్రభుత్వమువారు అన్నిరాజ్యములకు తెలియపరచిరి. మరల ఈ విషయమును తెలియపరచుట అనవసరము.

బ్రిటను ఈజిప్టు దేశముల కుండవలసిన సంబంధములను నిర్ణయించుచు ఒక ఒడంబడికను గావించుకొనుటకు రెండుదేశముల ప్రతినిధులు కొయిరోలో సంభాషణలు జరుపుచున్నారు. సోయాజు కెనాలు సంరక్షణ సమస్యకూడ యీ సంభాషణలద్వారా పరిష్కారమగును.

పాలెస్టైనుపరిపాలనను పాలెస్టైను సంరక్షణకు బ్రిటిష్ ప్రభుత్వమువారు బాధ్యులై యున్నారు. ఈ బాధ్యతను నిర్వహించు విషయమున ఏర్పడు అభ్యంతరములను ప్రతిఘటించుటకు బ్రిటిష్ ప్రభుత్వమువారు సంసిద్ధులై యున్నారు.

(కరతాళధ్వనులు)

సంస్కరణలు మినహాయించిన స్థలములు

పార్లమెంటులో తిరిగి విచారింపబడదు ప్రశ్నలకు బట్లరుగారి ప్రత్యుత్తరము

(రూటరు స్పెషలు)

లండను, మే 21:—

కామన్సుసభయందు సారెసేనుగారు లక్నోలో ఏప్రిలు మాసమునందు జరిగిన సంస్కరణలు మినహాయింపబడిన స్థలములగూర్చిన సభ విషయము దెల్పుచు సారెసేనుగారు, ప్రభుత్వ విధానమునకు భారతశాసన సభ్యులను కార్మిక నాయకులను ప్రతికూలముగ నున్నారనును, ఆ స్థలములందుండు ప్రజల సౌకర్యార్థమును ప్రభుత్వమువారు సదగు స్థలములు, పరిపాలనా విధానములను మార్చెదరాయని ప్రశ్నించిరి.

బట్లరుగారు ప్రత్యుత్తర మొసంగుచు లక్నో సభ తీర్మానములను తాను చూడలేదు గాని, పార్లమెంటు నిర్ణయము అసెంబ్లీలోను, యితర చోట్లను విమర్శింపబడిన విషయమెరుంగుదునని, పార్లమెంటు నిర్ణయముగను మార్చుకొనవలసినదిగ కోరదలచు కొనలేదని దెలిపిరి.

మినహాయింపబడిన స్థలములందలి నివాసుల హక్కులు, అడవుల ఉపయోగించుకొనుట, యితరవిధములగు ప్రకృతిసంపదలను బాందుటకు ఆటంకముండదని బాసచేయగలరాయని సారెసేనుగారు ప్రశ్నించిరి. ఇండియా ప్రభుత్వచట్టమునందే ఆరక్షణగలదని బట్లరుగారు బదులు చెప్పిరి.

బర్మాకు హైకమిషనరు

లండనులో బర్మాకొక హైకమిషనరును ప్రత్యేకముగ నియమింపవలెనని పార్కరుగారు సూచించిరి. ప్రస్తుతమంత యెక్కువపనిలేదని బట్లరుగారు దెలిపిరి.

ఐ. సి. యస్ కమిటీ

ఐ. సి. యస్. అభ్యర్థులను నియమించుటకు గల సెలక్షనుకమిటీ సభ్యులపేర్లను చెప్పజాలనని నాక్సుగారికి బట్లరుగారు దెలిపిరి.

(రూటరు)

భారత దేశ ప్రతికూల ప్రచారపు ఫిల్ములు

జాతిసమితికి ఫిర్యాదుచేయదలచుట కామన్సు సభలో ప్రశ్నలు

లండను, మే 21:—

భారతశాసనసభలో కోరిన ప్రకారము ఇండియానుగూర్చి ప్రతికూలముగ ప్రచారముచేయుచున్న ఫిల్ములను నిషేధించుటగూర్చి ఇండియా ప్రభుత్వమువారివద్దనుండి ఫిర్యాదేమైన వచ్చినదాయని సారేసేనుగారు ప్రశ్నింప, ఇండియా ప్రభుత్వమువద్దనుండి ఫిర్యాదువచ్చినది. జాతిసమితికి యీ విషయము దెల్పుటగూర్చి అలోచించుచున్నామని బట్లరుగారు ప్రత్యుత్తర మొసంగిరి.

(రూటరు)

హరిజనులను మతాంతరులుగా చేయుట

క్రైస్తవ మిషనరీల ప్రయత్నము రెవరెండ్ జేలరుగారి సూచన

లండన్, మే 21:—

ఎడింబరోలోని చర్చి ఆఫ్‌స్కాట్లెండు జనరల్ అసెంబ్లీయొక్క ఫారిన్ మిషన్ రిపోర్టును నివేదించుచు సి. డబ్లియు. వేలరుగారు నేడు ముచ్చటించిరి. హెచ్చుమంది మిషనరీలు కావలెనని నివేదిక కోరుచున్నది. 5 కోట్ల నిమ్నజాతులను హిందూమతమునుండి అన్య మతములలో కలుపుకొనుటకు భారతదేశములో నొక ఉద్యమము కలదనియు, క్రైస్తవమతములో వారు చేరదలచుచో వారిని చేర్చుకొని బోధించు ప్రయత్నములు జరుగవలెననియు ఆయన చెప్పెను. బహుశః నుత్సన్నము కాగల స్థితిగతుల విషయమై నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియావారు చాల ఆదుర్దాపడుచున్నారని ఆయన చెప్పెను. నూరు సంవత్సరములకు పైగా భారత దేశమునకై గావింపబడిన ప్రార్థనలు ఫలించుచుండెనని ఆయనచెప్పెను.

(రూటర్ స్పెషల్.)

పాలెస్టైన్‌లో అల్లర్లు

బ్రిటిష్‌సైనికులు అల్లరిని సర్దుబాటు చేయుట

జెరూసలెం, మే 21:—

జెరూసలెం జాఫామెయిన్ రోడ్డుమీద కామరాన్ కొండజాతివారు కొంతమంది గుంపుగూడి అల్లరిచేయ నారంభించగా అల్లరిని సర్దుబాటు చేయుటకు బ్రిటిష్‌సైనికులు రప్పించబడిరి. బ్రిటిష్‌సైనికులు కొండజాతివారిలో నొకరిపై తుపాకిని ప్రేల్చగా అతనిచేతికి గుండుదెబ్బ తగిలి గాయపడెను. మిగిలిన కొండజాతివారందరు కొండప్రదేశములకు పారిపోయి, యూదులబండిపై తుపాకులను పైల్చిన తెమజాతివారిని వెదకిరి.

(యూ. ప్ర. తం.)

ప్రత్తిసరకుల దిగుమతులు

పన్ను హెచ్చింపబడునని రూజ్‌వెల్టుగారు ప్రకటన గావించుట

వాషింగ్టన్, మే 21:—

ప్రత్తిసరకుల దిగుమతులపై పన్ను హెచ్చింపబడునని రూజ్‌వెల్టుగారు ప్రకటన గావించిరి. జపాన్ నుండి ప్రత్తిసరకులు విశేషముగా అమెరికాకు దిగుమతి కాబడుచున్నవనియు, బ్రిటిషు పారిశ్రామికులు కూడ తమ అసంతుష్టిని వెల్లడిపరచిరనియు, తగినచర్య తీసికొనుటకై రూజ్‌వెల్టుగారు యిట్లు తలపెట్టినియు దెలియుచున్నది.

(యూ. ప్ర. తం)

లండన్ మార్కెటు

లండన్, మే 21:—

పన్నుల విధానము బహుశః ఆమలులో నుంచబడదని కామన్సు సభలో చేంబర్లెను గారు సూచించి యుండుట బట్టిస్టాక్ మార్కెటునందు అనేక శాఖలు ముఖ్యముగ గిల్టుయెడ్జి సెక్యూరిటీలు తగ్గదలలో నుండెను. ఉత్తర చైనా పరిస్థితులు కొంచెము కుదుట పడునను ఆశ కలుగుటచే చైనా వాటాలు పెరుగు దలలో నుండెను. చమురు వాటాలు పుంజుకొనుచు నుండెను. బొగ్గు వాటాలు కొంచెము కోలుకొనెను. ఆస్ట్రేలియాలో వర్షములు బాగుగ నున్నవని దెలియవచ్చుటచే గోధుమల వ్యాపారము చురుకుగ జరుగ లేదు. వాల్ స్ట్రీటు నందు మంచి వ్యాపారము జరిగెను. ధరలు పెరుగు దలలో నుండెను.

(యూ. ప్ర. తం.)

జెరూసలెంలో అల్లర్లు

జెరూసలెం, మే 22:—

యోదుల బండిపై తుపాకిగుండ్లను ప్రేల్చినవారిని పట్టుకొనలేక కామరాన్ పక్షమువాడు తిరిగివచ్చిరి. పోలీసువారు వారిని పట్టుకొనుటకై పంపబడిరి. ఒక సత్రమునందు తుపాకులు ప్రేల్చబడెను. అరబ్బీలు మూడు మోటారుబండ్లలో వచ్చి యూదులమోటారుబండిపై తుపాకిగుండ్లను ప్రేల్చి పారిపోయిరని యూదులు తంతిపూర్వకముగ తెలియజేసిరి. మోటారు బ్యాండిలోని యూదులు ప్రమాదమునుండి తప్పించుకొనిపోయి కామిరాన్ పక్షమువారిని పంపించిరనియు, తుపాకిగుండ్లను ప్రేల్చినవారిని కామిరాన్ పక్షమువారు పట్టుకొనలేకపోయిరనియు దెలియుచున్నది.

(యూ. ప్ర. తం.)

ఫ్యూబెలా రాష్ట్రమునందు తిరుగుబాటు జరుగుట

15 మందితిరుగుబాటుదార్లుమరణించుట

మెక్సికోసిటీ, మే 21—

ఫ్యూబెల్లా రాష్ట్రమునందు అట్లీకి చేరువగా కొండప్రదేశములలో ప్రభుత్వసైనికులకు,తిరుగుబాటుదార్లకు నిన్నరాత్రి మూడుగంటల సేపు తీవ్రమైన పోరాటము జరిగెను. 15 మంది తిరుగుబాటుదార్లు పోరాటమునకు మరణించిరి.

(యూ. ప్ర. తం.)

యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితములు

రాబోవు వారమున ప్రకటింపబడును

మద్రాసు, మే 22:—

యస్.యస్.యల్.సి. పరీక్షాఫలితములు రాబోవు వారములో వార్తాపత్రికలందు ప్రకటింపబడును. పరీక్షయందు దుర్లీర్ణులయిన అభ్యర్థులపేరుబట్లు ప్రకటింపబడును. ఫలితములు రెండు పర్యాయములుగ ప్రకటితమగును. పరీక్షలో నిర్ణీతమగు మార్కులను బడసిఉత్తీర్ణులగువారిఫలితములు మొదట వెలువడగలవు. మాడరేషను జరిగినమీదట కృతార్థులగు అభ్యర్థుల ఫలితములు పిదప ప్రకటింపబడును.

ఈ వత్సరమున ఇంగ్లీషులో నూటికి 40 మార్కులు వచ్చినవారే ఉత్తీర్ణులుగ నెంచబడవలెననిమద్రాసు విశ్వవిద్యాలయము చే నిర్ణయింపబడియున్నందున కృతార్థులగు అభ్యర్థులసంఖ్య వెనుకటి వత్సరముకంటె తగ్గునని యెంచబడుచున్నది. కాని విద్యార్థులు ఇంగ్లీషులో నూటికి 35 మార్కులు బడసినచాలునని విశ్వ విద్యాలయము వారంగీకరించినయెడల ఫలితములు వెనుకటి సంవత్సరము లాగననే నూటికి 40 మందియైనను కృతార్థులుకాగలరు.

పండిత జవహరిలాల్ నెహ్రూగారు

తిరిగి అలహాబాదుకు పోవుచుండుట

సంస్థానప్రజల మహాసభకు హాజరగుటకు వాగ్దాన మిచ్చుట

బొంబాయి, మే 22:—

పండిత జవహరిలాల్ నెహ్రూగారు పూనా నుండి నేడు దయను ఇచ్చటికి మరలివచ్చిచేరిరి. నేటిరాత్రి కలకత్తా మెయిలులో అలహాబాదుకు వెళ్లనున్నారు.

సంస్థానప్రజల మహాసభ యొక్క స్థాయి సంఘ ప్రతినిధులు నేను ఉదయమున పండితుని సందర్శించిరి. జూలైనెల మొదటి వారము నందు కరాచీలో జరుగనున్న సంస్థానప్రజల మహాసభకు ఆప్రతినిధులు కాంగ్రెసు అధ్యక్షుని ఆహ్వానించిరి. జవహరులాల్ గారు ఆహ్వానములు అంగీకరించిరి. కాని జూలై నెలాఖరున అలహాబాదులో కాంగ్రెసు స్థాయిసంఘ సమావేశము జరుగనుండుటచేత ఆ సమావేశమునకు అడ్డు తగులని తేదులందు సంస్థాన ప్రజల మహాసభను జరుపకోరిరి. అందుమీదట ఆ మహాసభను జూలై 11,12 వ తేదులందు జరుప నిశ్చయింపబడెను. పండిత జవహరలాల్ నెహ్రూగారు ఆతేదులకు అంగీకరించెను.

(అ. ప్రె.)

ఐరిష్ సైనికోద్యోగులు అరెస్టు చేయబడుట

వారు సైనిక విచారణ సంఘము వారిచే విచారింప బడుదురు

డబ్లిన్, మే 21:—

రహస్య విషయములను తెలిసికొను నట్టియు, దొంగను పట్టుకొను నట్టియు ఆయుధ భటులు ఐరిష్‌రి పబ్లికన్ సైనికాధికారియగు మారిస్ టూమ్ గారిని అరెస్టు చేసిరి, మరియు వారి ఐరిష్ రిపబ్లికన్ నాయకుడును, డబ్లిన్ నందు సోలిసిటరును నగు కాల్‌లేహన్ గారిని కూడ ఆయన గారి కార్యాలయము వద్ద అరెస్టు చేసిరి. మొత్తము మీద యాబదిమంది రిపబ్లికనులు రిమాండులో నున్నారు. వారిది వరలో యెప్పుడు అరెస్టు చేయబడి యుండ లేదు. సైనిక విచారణ సంఘము వారిచే వారు విచారింప బడుదురని దెలియు చున్నది.

(యూ. ప్ర. తం.)

వనితాపహరుల పట్టుటకు కట్టు దిట్టములు

అలహాబాదు, మే 19:—

యువతులను, బిడ్డలను అపహరించుకొనిపోవువారి వ్యాపారము అతిలాభకరముగనున్నట్లు తోచుచుండుట చేతను, వారికేలాటి భయమును లేనట్లు గాన్పించుటచేతను, వారి కార్యములను నిరోధించుటకు సంయుక్తరాష్ట్రములలోని పోలీసు సూపరింటెండెంటులు అతితీవ్రకట్టుదిట్టములు చేయుచున్నారు. ఈలాటినేరములను అణచుటకు పోలీసు ఉద్యోగులందరికినిఉత్తరవులు చేయబడెను. నేరమును దాచిన ఎడల విధింపబడు శిక్షయే, కనబడక పోయినవారిని గూర్చి తెలుప నివారికిని విధింపబడును.

(అ. ప్రె.)

ప్రత్తిసరకులపై అమెరికావారి దిగుమతిపన్నులు

వాషింగ్టన్, మే 22:—

ప్రత్తినూలు దిగుమతులపై 34% చొప్పున నూలు వస్త్రముల దిగుమతులపై 43½% చొప్పున అమెరికావారు దిగుమతి పన్నులను విధించెదరని దెలియుచున్నది.

(యూ. ప్ర. తం.)

కీ॥ శే॥ హారీహ్విట్నీగారు

మాంట్రియల్, మే 21 —

అమెరికాదేశపు సుప్రసిద్ధ పరిశోధకుడను హారీహ్విట్నీగారు మరణించిరి. 1909 వ సంవత్సరములో ఆయనగారు పియర్స్‌గారిని ఉత్తర ధ్రువ ప్రాంతముల పరిశోధనకు కొనిపోయిరి. ధ్రువమునకు తాను మొదట వెళ్లియుంటినని చెప్పుకొనుచున్న ఫ్రెడరిక్ కుక్‌గారిని హారీహ్విట్నీగారికిని తీవ్రమైన పోరాటము జరిగెను.

(యూ. ప్ర. తం.)

పి. టి. లీ. చెంగల్వరాయ నాయకరు ఉచిత ఆయుర్వేద వైద్యశాల

పై వైద్యశాలయందు గత ఏప్రిలు మాసములో మొత్తముమీద 17180 మంది రోగులు, వారిలో 404 యూరోపియనులు. 2434 భారత క్రైస్తవులు, 669 మహమ్మదీయులు చికిత్స పొందిరి. ఔండోజుకు సగటున 572 మంది చికిత్స బడసినట్లు స్థితులనుసరించి నిత్యము క్రొత్తగా చికిత్స బడసినరోగుల

వ్యాయామక్రీడలు

బాకాజిలానీ వందపరుపులు చేయుట

భారతీయులు 1 వ ఇన్నింగు 426 పరుపులకు ముగిసెను

లిస్టరుషయరుజట్టు 327 పరుపులుచేసిరి

లండన్, మే 21:—

భారతీయులు లిస్టరుషయరు జట్టును నెదుర్కొనిన పోటీలో 1 వ ఇన్నింగునందు అందరు కలిసి 426 పరుపులు చేసిరి. బాకాజిలానిగారు స్వయముగ 113 పరుపులు చేసిరి. ఆప్రెంటిస్ గారు 113 పరుపులకు 4 సురిని అవుటు గావించిరి.

లిస్టరుజట్టు 1 వ ఇన్నింగును ప్రారంభించి ఫలహారకాలమునకు ముగ్గురు అవుటయి 68 పరుపులుజేసి యుండిరి. సాయంకాలము ఆటముగిసినపుడు లిస్టరుజట్టు వారందరు 327 పరుపులకు అవుటయిరి. (స్టూటరు)

వాతావరణస్థితి

1936 సం॥ మేనెల 22 వ తేది శుక్రవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదినుండి వర్షపాతము	మామూలు కన్న ఎక్కువ, లేక తక్కువ
గోపాలపూర్	88	80	0	1.8	—0.2
విశాఖపట్టణము	85	79	0.1	1.5	—0.6
కాకినాడ	88	79	0	2.7	+1.1
మచిలీపట్టణము	85	79	0.3	2.8	+1.3
కర్నూలు	104	78	0	1.3	— 0
బళ్లారి	100	78	0	1.3	—0.6
కడప	105	78	0	0.4	—1.0
నెల్లూరు	100	82	0	0.4	—0.5
కడలూరు	96	79	0	0.2	—0.6
వెల్లూరు	102	81	0	1.8	—0.9
సేలము	98	73	1.1	3.0	—2.3
కోయంబుత్తూరు	83	71	0.5	2.4	—9.7
తిరుచునాపల్లి	92	74	0.4	4.3	+1.1
నాగపట్టణము	89	81	0	0.5	—1.3
మధుర	90	77	—	3.1	—1.2
పాంబన్	83	81	0	2.4	+0.2
పాలంకోట	0	0	0.2	6 0	+2 3
తిరువేండ్రము	80	76	—	7.2	—1.5
కొచ్చిన్	82	85	4.1	18.1	+7.3
మంగళూరు	0	0	0	0	— 0
మెర్కారా	77	65	0.6	4.4	—1.2
మద్రాసు	94	80	0	0.5	—0.7
బెంగుళూరు	91	69	1.0	3 3	—0.7
తూనూరు	78	60	1.3	10.2	+ 0
కొడైకెనాల్	62	55	0 4	5 3	—3.3
కాలికట్టు	85	75	4.2	5.6	—2 5
కొలంబో	82	75	0.3	30.7	12.4
బొంబాయి	91	82	0	0	—0.1
కలకత్తా	92	79	0.1	6.7	+1.3
కాన్పూరు	109	68	0	0.4	+0.1
ఢిల్లీ	110	84	0	0	—0.7
కరాచి	89	81	0	0	—0.2
లాహోరు	111	81	0	0.7	—0.4
లాక్నో	107	81	0.1	0.3	—0.6
మైసూరు	89	71	0.9	8.9	+2.9
నాగపూర్	106	84	0	0.8	—0.1
పెషావర్	98	80	0	2.5	— 0
రంగూన్	95	78	0,3	6.5	—2.3
సిమ్లా	77	65	0	3.4	—0.3
అనంతపూర్	0	0	0	3.1	— 0

పూనా, మే 22:—

మలబారులో విపరీతవర్షము కురిసెను. బంగాళాఖాతమునకు నైరుతిమూల తుఫానుగాలి వీచుచున్నది. తుఫాను గాలివలన దిసువబర్మా, మైసూరులో అంతటను, మద్రాసుకు ఆగ్నేయమూల, బొంబాయి దక్కన్, ఒరిస్సాలో ఎక్కువగాను, ఉత్తర మద్రాసు సముద్రతీరమున, అస్సాం, బెంగాలు, సం॥ రాష్ట్రాలు తూర్పు మధ్యరాష్ట్రాలు, కొంకణము, మద్రాసు దక్కన్ లో కొద్దిగాను వర్షము కురిసెను. పడమటి తీరమునంగ్రడుండి వీచిన వర్షపుగాలివలన పంజాబు కొండలలో కొద్దిగా వర్షము కురిసెను.

కళ్లికోట, కొచ్చిన్ 4, అంహెరెస్టు, అహమ్మదనగరు, సేలం 2, మెర్గూ, టవాయి, సంబల్పూరు, సూనూరు 1½, విక్టోరియాపాయింటు, బెంగుళూరు 1 అం. వర్షము కురిసెను.

సూచన:—దక్షిణ మద్రాసు, దిసువ బర్మాలో ఎక్కువగాను, మైసూరు దక్కన్, ఉత్తర మద్రాసు సముద్రతీరము, తూర్పు మధ్యరాష్ట్రము, ఒరిస్సా, బెంగాలుకు నైఋతిమూలు, తూర్పు సం॥రా॥ కొద్దిగాను వర్షములు పడవలెను. (ప్రభుత్వపరిశీలనాలయము మె ...)

భారత కాంగ్రెసువలంటీరు దళము

రాష్ట్రీయమండల కాంగ్రెసు సంఘములకుపంపిన సర్క్యులరు

అలహాబాదు, మే 22:—

"దేశమునందంతటను వలంటీరుదళముల నేర్పరుచుట అవసరమా? వారి కట్టితరీతిని (క్రమబద్ధముగ) నియ్యవలెను? వారు చేయవలసినపను లేవి? ప్రతి మండలములోను ఎంతమంది వలంటీరులుగా చేరుదురు? స్థానికదళములకు నాయకులను నియమించుటెటుల? వారికి బసలను భోజనములను సమకూర్చుట కేమిచేయవలెను" వలంటీరుదళములు యితరులపై నాధారపడకుండ నుండుటకు వారికి యేయే చేతిపనులను నేర్పదగును యే మండలములలో నిదివరకిట్టి దళములున్నచో గత నాలుగేళ్లలోను యుండినవలంటీరు సంఘములు వివరములను మండలకాంగ్రెసు సంఘములవారు మాకు తెలుపగోరెదము. బాగుగా తరిబీతునుబడసి ఆజ్ఞాబద్ధులై పనిచేసిన వలంటీరుల దళములు లేకపోయినచో జనసామాన్యముతో పని సరిగాజరుగదు. కాంగ్రెసుకు జనసామాన్యముతో నధికమగు సంబంధము కలుగుటయును, జనసామాన్యమునకు చేరినవారు మిక్కిలి హెచ్చువంది కాంగ్రెసులో నుండుటయును, కాంగ్రెసు విధానమున ముఖ్యతమములై యున్నవి. యీప్రశ్నలను వీరు పంపిరి.

కాంగ్రెసు వర్కరులకును రైతులకు యెక్కువ సంబంధ ముండుటకుగాను భారత వ్యవసాయ ఉపసంఘమువారును, భారత జనసామాన్య సంబంధ ఉపసంఘమువారునుగూడ రాష్ట్రీయాది సంఘములకు ప్రశ్నాపత్రములను పంపియున్నారు. కాంగ్రెసువారు నిర్ణయించిన నిర్మాణ కార్యక్రమమును జనసామాన్యము హెచ్చుగా కొనసాగించుట కేమిచేయవలెను? కాంగ్రెసుకును, జనసామాన్యమునకును సంబంధము చాల అధికమగుటకు జనసామాన్యముయొక్క స్థితిని అభివృద్ధి నొందించుట కేమిచేయవలెను. ప్రస్తుతము వ్యవసాయదారులును కార్మికులును యెంతమంది కాంగ్రెస్సులో చేరిరి? ఇటపైని వారిని విడివిడిగా కాంగ్రెసులో పావలా సభ్యులుగా చేరెదరా లేక కార్మిక సంఘముల ద్వారానా రైతుల, సంఘముల ద్వారానా చేరెదరా? అను ప్రశ్నలకు జనసామాన్య సంబంధ సంఘమువారు పంపిరి.

వ్యవసాయ ఉపసంఘమువారుగూడ నిట్టి ప్రశ్నలనే పంపిరి.

ఈప్రశ్నాపత్రములనుగూర్చి ఆలోచించుటకు యీ నెల 25వతేదీని అలహాబాదు పట్టణ కాంగ్రెసు సంఘసభ జరుగును. ఆ సభకు పండిత జవహరులాలుగారుగూడ వెళ్లెదరు.

వెనుక జరిగిన మండల మ్యునిసిపలు సంఘము ఎన్నికలలో ఉద్యోగులు కల్పించుకొనిరని అలహాబాదు డివిజను కమీషనరు నివేదికను పంపెను. సంయుక్త రాష్ట్రముల శాసన సంఘ సభ్యులలో నొకరుగూడ నేరములు వారోపించిరి. అందువలన విచారణచేయుట కుత్తరవియ్యబడెను. (అ. ప్రె.)

కాంగ్రెసు ప్రజలతో సంబంధము

రైతులకుకార్మికులకు ప్రాతినిధ్యమెట్లు?

అన్ని కాంగ్రెసుకమిటీలకు ప్రశ్నావళిచేరుట

అలహాబాదు, మే 21:—

రాష్ట్రజిల్లా, కాంగ్రెసు కమిటీలకు కాంగ్రెస్ యొక్క ప్రజాసంబంధ కమిటీతరపున జయరాందాసు డౌలత్‌రాంగారు పంపిన ప్రశ్నాపట్టిక చేరినది. మొత్తము 12 ప్రశ్నలు గలవు. కాంగ్రెసు కమిటీలు జవాబు చెప్పవలసిన ఈ ప్రశ్నలలో ముఖ్యమైనది రైతులకు కార్మికులకు ఒకవంకను, వారితో కాంగ్రెసుకుఒకవంకను హెచ్చు సంబంధ మేర్పడుటకు మార్గములు సూచింపవలసినదని కోరుప్రశ్న. కాంగ్రెసులో సంబంధము కాంగ్రెసులో రైతులు పావలా సభ్యులుగా చేరుటవలన బలపడునా లేక యూనియనులుగా చేసిన కార్మికులను రైతులను మాత్రము విచారించి యూనియనులకు ప్రాతినిధ్య మొసగవలెనా అను విషయముపై అభిప్రాయము తెలుపవలెనని కాంగ్రెసు కమిటీల నీ ప్రశ్న కోరుచున్నది. (యు. ప్రె.)

నేటి వ్రత్తిధర

బొంబాయి, మే 22:—

		రూ.
బోచి	ఏప్రియల్-మే	199-12 0
,,	జూలై-ఆగస్టు	200-4-0
,,	ఏప్రియల్-మే (37)	197-8-0
ఉమ్రా	మే	188-8-0
,,	జూలై-ఆగస్టు	186-8-0
,,	డిసెంబరు-జనవరి	178-8-0
బెంగాలు	మే	161-0 0
,,	జూలై, ఆగస్టు	158-0-0
,,	డిశం-జన	145-0-0

(అ. ప్రె. స్వే.)



(P. N. K.)

పండిత జవహరిలాలు నెహ్రూగారు బొంబాయి నేషనలు గార్డు దళమును సందర్శించినపుడు తీయబడిన ఛాయాపటము.



(P. N. K.)

బొంబాయిలో సర్వెంట్సు ఆఫ్ ఇండియానంఘ కార్యాలయమును చూడబోయిరి. ఎన్. ఎం. జోషిగారు, సర్ లా. శామల్దాసుగారు వారి కిరువైపుల కూర్చొని యున్నారు.



(P. P.B)

దక్షిణ ఇండియా ఫిల్ము పరిశ్రమ లోపములను గూర్చి రా. బ. పి. సంబంధం ముదల్యారుగారు గోఖలేహాలులో ఉపన్యసించిరి మేయరు హమీదుఖానుగారు అధ్యక్షత వహించిరి.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసభ

మే 30 వతేదీ ఒంగోలో జరుగును

మదరాసు, మే 22:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశము మే 30వ తేదీ శనివారం ఉదయం 8 గం॥ ఒంగోలులో జరుగునని కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు.

రాష్ట్ర సంఘ కార్యాలయం 12 (ఎ) గోవిందప్పనాయకువీధి, మదరాసునకు మార్చబడినది. టెలిఫోను నెంబరు 4145.

ఉదకమండల ప్రవాసకాలము

హెచ్చింపబడుట అసంభవము

ఉదకమండలము, మే 24:—

ప్రభుత్వ కార్యాలయము ఉదకమండలమునందు హెచ్చు కాలము ఉండునట్లు చేయుట అసంభవమని తెలియుచున్నది. అందు నిమిత్తమగు ఖర్చు అధికముగ నుండుటయే ఆలస్యమునకు కారణము. (స్వ. వి. తంతి)

ఎన్నికలకు కాంగ్రెసు వలంటీయర్లు

తరిఫీయతు నొసగుట కేర్పాటులు

ఉచితభోజనముబస, శిక్షణము

మదరాసు, మే 22:—

చెన్నపురాంధ్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి యగు పి. ఎస్. భావ్యంచెట్టిగారి రిటుల వ్రాయుచున్నారు:

రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు తరపున ప్రచార మొనర్చి పనిచేయుటకుగాను చెన్నపురాంధ్రకాంగ్రెసు సంఘమువారొక వలంటీయరు దళము నేర్పరుచుటకు నిశ్చయించిరి. ఈవలంటీయరు దళమున చేరగోరువారు, మదరాసు, జార్జిటౌను, గోవిందప్ప నాయకుని వీధి యందలి నెం. 12 (ఎ) రు నందు గల ఆంధ్రకాంగ్రెసు సంఘకార్యాలయమునకు వెంటనే దరఖాస్తుల పంపుకొనవలెను. వలంటీరు దళమున చేర్చుకొనబడు అభ్యర్థులకు ఉచితభోజన నివాససౌకర్యము లేర్పరుపబడును.

శ్రీకొప్పరపు సోదరకవులు

ఆశు కవితాప్రదర్శనము

మదరాసు, మే 21:—

బాలసరస్వతి, ఆశుకవీంద్రసింహ, ఆశుకవి చక్రవర్తి, కుండినకవిహంస, కవిరత్న, అవధాని పంచానన, కవికేసరి, కల్పితకథారచనాసురీణ, కవిధూమణి, ప్రౌఢభారతి, కథాసుకవీశ్వర, ఆశుకవి శిఖామణి, ఆశుకవిసామ్రాట్టు ప్రముఖ బిరుదాభిరాములును, జగత్ప్రసిద్ధులునగు బ్రహ్మశ్రీ కొప్పరపు సోదరకవులు శతావధానులుగార్లు చేసిన్న సాయంత్రము 5-5 గంటలకు రాయపేటలోని కృష్ణాపురమనువీధిలోనున్న "గౌరీశంకర్" భవనమునందు కవితారసగ్రహణ పాఠకులగు పల్వురాంధ్రప్రముఖులగల సభయందు నిరుపమానమగు తమ ఆశుకవితా ప్రతిభను ప్రదర్శించిరి.

హిందూ ధర్మాదాయపుబోర్డు అధ్యక్షులగు మ-రా-శ్రీ ఆ. కొండప్పగారధ్యక్షత్వము వహించిరి. శ్రీయుతులు కొండా కోటయ్య, గంటి లక్ష్మన్న, ఎం. రామచంద్రరావు, చల్లా జగన్నాథరావు, కైవారపు వేంకటప్పయ్య, దంటు వేంకటాచలయ్య, అడుసుమిల్లి లక్ష్మయ్యచౌదరి కొతా సూర్యనారాయణరావు, వింజమూరి రంగాచారిగార్లు మొదలగు ప్రముఖులు పల్వురు సభకరుదెంచినవారిలో గలరు.

సభ్యుల కోరికపైన కవివర్యులు, గౌరీకళ్యాణ చరిత్రను రసవంతమును సర్వాలంకార శోభితమును అగు తమ సహజ ఆశుకవితాధోరణిలో 3 గంటలసేపు సభ్యులకు వినిపించి ఆనందింపజేసిరి.

కవితా ప్రదర్శనానంతరము శ్రీయుత దంటు వేంకటాచలయ్యగారు సోదరకవులకు నూటపదార్లను సమర్పించి చందన తాంబూలాది సత్కారము లొనర్చి సత్కరించిరి. అధ్యక్షులు వారి కవిత్వధోరణిని మిగుల ప్రశంసించుచు మాట్లాడిరి.

వై. యం. ఐ. ఏ. లో యోగాసనముల తరగతి

శ్రీమాన్ రంగనాథ జేకాచారియార్ గారు వై. యం. ఐ. ఏ. లో యోగాసనములు, మూలమున వ్యాయామ శిక్షణ మొసగుటకు వెసంగి పాఠశాల నొకదానిని జరుపుచున్నారు. తరగతులు సోమ, బుధ, శుక్రవారములందు సాయంకాలము 6 గంటలనుండి 7 గంటలవరకు వై. యం. ఐ. ఏ. లో జరుగును. వై తరగతిలో చేరదలచువారు తమ నామములను శ్రీ. యం. పి. రాజగోపాల్‌గారికి సభ్యత్వ (కార్యదర్శి వై. యం. ఐ. ఏ., 9, ఆర్మీనియనువీధి బార్జిటవును మద్రాసు) తెలుపవలెను.

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 23 వ తేదీ సాయం. 7 గం.
24 వ తేది సాయం. 7 గం.

మద్రాసు రాష్ట్రపు రేడియో సంగీతము

రేపు 23 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు శ్రీ ఏ. పి. ఎతిరాజులు నాయకరుగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

24 వ తేదీ సాయంకాలము 5-30 గంటలకు మిస్ లలితాంగిగారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

యోగాసనముల ప్రదర్శనము—రేపు 23 వ తేదీ సాయం 5 గం. జనరలు పాటర్సరోడు నెం 9 మహాజనసభా భవనములో శ్రీ. యస్. రంగనాథ దేశికాచారియార్ గారిచే యోగాసనముల ప్రదర్శనము నొసగబడును. ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

ఆంధ్రక్షత్రియసంఘము:— ఈ సంఘముయొక్క సర్వసర్వసభ్య సమావేశము రాబోవు ఆదివారము 24 వ తేదీ సాయం 3 గంటలకు సాహుకార్పేటలో నెం 12. రామానుజయ్యరు వీధియందు (మద్రాసు ప్రాగ్రెసివ్‌యూనియను స్కూలు కెదురుగా), జరుపబడును.

ఆకస్మికప్రమాదము

మద్రాసు, మే 21:—

12 యేండ్ల మునుస్వామి అనువాడు నిన్నసాయంకాలము వాల్టాక్సు రోడులో నొక మోటారు బండిక్రింద పడుటచే కలిగిన గాయములతో జనరలు ఆసుపత్రిలో చికిత్సకుగాను చేర్చబడెను.

ఒక స్త్రీచీరకు నిప్పంటుకొనుట

మద్రాసు, మే 22:—

వెయ్యిదీపములు పోలీసు లైనులో నివసించు ఒక పోలీసుబంట్రోతు భార్య బాలమ్మ (17 యేండ్లు) అను నామెచీర నేడుదయమున నిప్పంటుకొనుటచే కలిగిన వ్రణములచికిత్సగాను ఆమె రాయపేట ఆసుపత్రిలో చేర్చబడెను. కొంతసేపటికి ఆమె అక్కడ చనిపోయెను.

శ్రీ పాండురంగ భగవత్కథా ప్రసంగసభ:—

పై సభ యాజమాన్యమున మదరాస్ గోవిందప్పనాయునివీధి పుష్పటూరు ఆళ్వారు శెట్టిగారి రామానుజహాలు హాలులో 1936-వ సం॥ మేనెల 24-వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు శ్రీమత్. శ్రీరంగం జగన్నాథాచారియార్ స్వామివలన తిరుమంగై ఆళ్వార్ దివ్యదేశ మంగళాశాసనం హరికథా కాలక్షేపము జరుపబడును.

ప్రేమవిజయమను సాంఘికటాకీ చిత్రము

ప్రేమ విజయమను ప్రథమ తెలుగుటాకీ చిత్రము మద్రాసు కీళ్పాకయందలి ఇండియన్ ఆర్టుసైన్ టోను స్టూడియోయందు తయారగుచూ త్వరలో పూర్తికావచ్చుచున్నది. పై చిత్రముయొక్క టెయిలరు భాగము యిప్పుడు సిద్ధమై, చిత్రము ఏ స్థలములలో ప్రదర్శింపబడుటకు ఏర్పాట్లుగావింపబడియున్నవో ఆ స్థలములందు రేపు 23 వ తేదీనుండి ప్రదర్శింపబడును.

చెన్నరాష్ట్రమున ఆరోగ్యము

గత మే 16వ తేదీతో అంతమైన వారములో చెన్నరాష్ట్రమున అంటువ్యాధుల ప్రాబల్యము యీ క్రింద విధముగ నుండెను. కలరా కేసులు 246, చావులు 138, స్ఫోటకము కేసులు 237, చావులు 33, ప్లేగుకేసులు 2 చావులు 1, కలరా వ్యాధులు వెనుకటి వారముకంటె తగ్గెను. దక్షిణార్కాడు, తిరుచునాపల్లి, మధుర, రామ్నాడు, తిరునల్వేలి; బళ్లారిజిల్లాలందు వ్యాధి ప్రబలియున్నది.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, చెంగల్‌పట్టు, తంజావూరు, ఉత్తర ఆర్కాడు, సేలము జిల్లాలందు కొద్దికేసులు సంభవించెను. స్ఫోటకమువ్యాధి వెనుకటి వారముకంటె మరింత తగ్గెను. కోయంబత్తూరులోనే ఎక్కువ కేసులు సంభవించినటుల తెలుపబడుచున్నది. ప్లేగు వ్యాధి చాలావరకు తగ్గినది.

రాకపోకలు

మద్రాసు, మే 22:—

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు యం. యల్. ఏ. గారు కూనూరునుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

శ్రీ. యస్. సత్యమూర్తిగారు కాలికట్టునుండి నేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.

గౌ॥ హసన్ ఇమామ్‌గారు నిన్నరాత్రి కన్నమూరుకు వెళ్లిరి.

సి. ఏ. మోయిర్‌హెడ్‌గారు యస్. ఐ. రైల్వే ఏజెంటు లౌడేలునుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

హెచ్. బర్కినాల్టుగారు నేడుదయమున బొంబాయికి వెళ్లిరి.

చెట్టినాడు కుమారరాజా శ్రీ యం. ఏ. ముత్తయ్యచెట్టిగారు నేడుదయమున రంగూనుకు వెళ్లిరి.